
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 13, మే 2025 16 పేజీలు



2వ పేజీలో...

భూ సమస్యల పరిష్కారానికి

## పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీకించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, మే 12, ప్రభాతవార్త : రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల



16వ పేజీలో...

## నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి

- నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు

నిర్మాణ రంగంలో దూసుకుపోతున్న..

## ఎస్‌కేటీ

'దోసపాటి'కి లేరు ఎవరు సాటి...



8 లో..









# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలు నారాయణపేట, ములుగు, కామారెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, మనం ఏదైనా దరఖాస్తు తిరస్కరిస్తే దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సానుకూలంగా ఉన్న దరఖాస్తుల ఆమోదం భూ భారతి పోర్టల్ ద్వారా అందించాలని అన్నారు. భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యలు పరిష్కరించాలని, రెవెన్యూ



సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో 3 వేల 224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1726 సాదా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, వీటిలో 1179 స్క్రూటినీ చేశామని, వారం 10 రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 1498 దరఖాస్తులలో 581 దరఖాస్తులు పరిశీలించి 146 ఆమోదించి, 435 తిరస్కరించామని అన్నారు. తిరస్కరించిన ప్రతి దరఖాస్తుకు సరైన కారణం ఉందని అన్నారు. 172 దరఖాస్తులకు డాక్యుమెంట్లు లేని కారణంగా, పొజిషన్ లేకుండా భూమి లేకుండా పట్టా కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు, మైనింగ్ కు లీజుకు ఇచ్చిన భూముల పట్టా కోసం వచ్చిన దరఖాస్తులు వంటి కారణాలతో తిరస్కరణ జరిగిందని అన్నారు. ఆర్.ఎస్.ఆర్. వేరియేషన్ ఉన్న 315 సర్వే నెంబర్ల పరిశీలన తర్వాత 112 సర్వే నెంబర్ల సమస్యలను డెస్క్ వర్క్ తో పరిష్కరించామని, మిగిలిన వాటికి క్షేత్ర స్థాయి సర్వే అవసరం ఉందని అన్నారు. రాబోయే 10 రోజుల్లో సర్వే పూర్తి చేసి భూ సమస్యలు పరిష్కరించేలా కార్యాచరణ చేపట్టామని, 94 అసైన్మెంట్ దరఖాస్తులు వచ్చాయని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు పొజిషన్ చెకింగ్, ఆర్.ఎస్.ఆర్. సమస్యలకు సర్వే చేయాల్సి ఉందని, వీటిని 10 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ జి. నరసింహా రావు, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ పార్కులో రూ.75 లక్షల విలువైన పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు

**సత్తుపల్లి మే 12 ప్రభాత వార్త**

సత్తుపల్లి పట్టణంవేంసూరోడ్ లో నీలాద్రి అర్బన్ పార్క్ నందు అటవీశాఖ ఆధ్వర్యంలో రూ 75 లక్షలు తో ఏర్పాటుచేసిన వివిధ అభివృద్ధి పనులకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందలు సోమవారం ప్రారంభోత్స వాలు శంకుస్థాపన చేశారు. అటవీ శాఖ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమా లైన బోటింగ్, లైబ్రరీ, ఆర్వో ప్లాంట్ ఎన్ ఐ ఎఫ్ మిషన్ !! చైన్ లింక్ పెన్సింగ్ యోగ షెడ్ కు ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన ప్రారంభోత్స వాలు చేశారు. పార్కు గేటు వద్ద అడవిలో దొరికే వివిధ రకాల కరక్కాయలు ఉసిరి కుంకుడు ముష్టికాయలు తదితర అటవీ ఉత్పత్తుల స్టాల్ ను ఏర్పాటు చేయగా వాటి వివరాలను ఫారెస్ట్ గార్డు సాంబయ్య ఎంపీ రఘురాంరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయకు వివరించి చెప్పారు. అలాగే ఒరిస్సా గుజరాత్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఎన్జీవోస్ రాహుల్ ప్రకాష్ బృందం అతి తక్కువ ఖరీదు గల యంత్రాలతో తయారుచేసే వస్తువులు గురించి ఎంపీ ఎమ్మెల్యేకు కన్జర్వేటరు డిఎఫ్ఓ లకు వివరించి చెప్పారు. సమావేశం



అనంతరం తక్కువ ఖర్చుతో ఉపాధి పొందటానికి తీసుకొచ్చిన యంత్రాలు గురించి వివరించిన ఈ ఎన్జీవో బృందానికి ఎంపీ రఘురామిరెడ్డి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందు కన్సర్వేటర్ భీమా నాయక్ డి ఎఫ్ ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ లు శాలువాలతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ చీఫ్ కన్జర్వేటర్ భీమా నాయక్, ఐఎఫ్ఎస్, ఖమ్మం అటవీ అభివృద్ధి అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, ఐఎఫ్ ఎస్, ఎఫ్ డి ఓ మంజుల, ఎంపీడీఓ, సిహెచ్ నాగేశ్వరావు మున్సిపల్ కమిషనర్, కె నరసింహ సింగరేణి ప్రాజెక్ట్ అధికారులు ప్రహ్లాదు ఎం ఏ నరసింహారావు తల్లాడ రేంజర్ ఉమా చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, పార్టీ నాయకులు ఇమ్మినేని ప్రసాదు పింగళి శామ్యూల్ ఎండి కమల్ పాషా దొడ్డ శ్రీనివాసరావు అధికారులు అనధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

***జనగామ టౌన్, మే 12 ప్రభాతవార్త :***

జనగామ మున్సిపల్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తికావాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. బతుకమ్మ కుంటఅభివృద్ధి పనులను, సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గరలో నిర్మాణంలో ఉన్న లేబర్‌ఆఫీస్, చీటకోడూరులో జరుగుతున్న ఇంట్రా పైప్లైన్ పనులను సోమవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులన్నీకూడా నిర్దేశిత గడువులోగ పూర్తి కావాలని, త్వరగా అందుబాటులో కి తీసుకరావాలని, పనులన్నీ నాణ్యతతో జరగాలని అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

# పరిశోధనలకు అనువైన ప్రదేశం మల్యాల

***మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:***



శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిశోధనలకు జిల్లాలలోని మల్యాల గ్రామం అనువైన ప్రదేశమని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.భగవాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి, శాస్త్రవేత్తలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిశోధనలకు మల్యాల అనువైన ప్రదేశమని ఇక్కడ అధికంగా మామిడి, జామ, సపోట, పనస తదితర ఉద్యాన పంటలపై పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. మల్యాల ద్వారా వరంగల్ చపాటా మిరపకాయకు భౌగోళిక సూచిక జిఐ ట్యాగ్ వచ్చిందని, ఇది తెలంగాణలో 18వ ఉత్పిత్తిగా గుర్తింపు పొందిందన్నారు. స్థానికంగా దీనిని టోమాటో మిరపకాయ అంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ చీనానాయక్, జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, శాస్త్రవేత్తలు డాక్టర్ నాగరాజు, ప్రశాంత్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

***ఎడ్యుకేషన్ కేయూ, మే 12 ప్రభాతవార్త :***



బుద్ధ పూర్ణిమ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ గ్రంథాలయ ప్రాంగణంలోని గౌతమ బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, గౌతమ బుద్ధునికి సంబందించిన పుస్తకాల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వసతిగృహ సంచాలకులు డాక్టర్ ఎల్.పి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు బోధనలు నేటి తరం అవసరం అన్నారు. విద్యార్థులు ఆయన బోధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆర్.భారవి శర్మ, డాక్టర్ సోమయ్యతో పాటు లైబ్రరీ అసిస్టెంట్ తేజావత్ జావేర్, లైబ్రరీ ఇంచార్జ ప్రభాకర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో రామప్ప

## మిస్ వరల్డ్ కంటెస్టెంట్ ల సందర్శన నేపథ్యంలో

## భారీ బందోబస్తు సిద్ధం

## జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్

***ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,***



ఈనెల 14న ములుగు జిల్లాకు మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు వస్తున్న నేపథ్యంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపీఎస్ రామప్ప దేవాలయం దాని పరిసర ప్రాంతాలను సందర్శించి తనిఖీ చేశారు. కంటెస్టెంట్ లు సందర్శించే అవకాశం ఉన్న ప్రతి ప్రదేశాన్ని జిల్లా పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి తనిఖీ చేసి భద్రతాపరమైన విషయాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ బందోబస్తు విషయమై 1 అడిషనల్ ఎస్పీ, 1 ఏఎస్పీ, ఇద్దరు డిఎస్పి లు, 14 మంది సీఐలు, 43 మంది ఎస్ఐలు, 127 మంది ఏఎస్ఐ/హెచ్ సి లు 360 మంది కానిస్టేబుల్ లు, 160 మంది మహిళా కానిస్టేబు, 54 మంది హోంగార్డులు, 113 మంది టీజీఎస్పీ కానిస్టేబుల్లు, 125 మంది స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ లు మొత్తం వెయ్యి మంది అధికారులు,సిబ్బంది తో భారీగా బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రత సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలు ఎస్పీ తో పాటు ములుగు డిఎస్పి రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, ములుగు సిఐ సురేష్, పస్ర సీఐ రవీందర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కడుపు నొప్పితో వస్తే కాటికి పంపారు..

**హన్మకొండ బంధన్ హాస్పత్రి వద్ద ఉద్రిక్త..**

**వైద్యుల నిరక్ష్యంతో ఓ నిండు ప్రాణం బలి..**

**శవంతో నిరసన వ్యక్తం చేసిన బాధిత కుటుంబ సభ్యులు..**

**ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు..**

**హాస్పత్రిపై విచారణ చేపట్టిన సంబంధిత అధికారులు**

*వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 12*

వైద్యుల నిరక్ష ్యంతో ఓ నిండు ప్రాణం కోల్పోయిన ఘటన గ్రేటర్ వరంగల్ నగరం హన్మకొండలోని బంధన్ హాస్పిటల్లో సోమవారం చోటు చేసుకుంది. బాధితకుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన మహేందర్‌రావు అనే వ్యక్తి ఆదివారం కడుపు నొప్పితో హన్మకొండలోని బంధన్ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. అడ్మిట్ చేసుకున్న హాస్పత్రి వైద్య సిబ్బంది అక్కడ పలు రకాల పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. సోమవారం ఉదయం మహేందర్‌రావు మృతి చెందారని ఆస్పత్రివారు తెలపడంతో కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. బీఎంఎస్, ఫామ్ డీ డాక్టర్లు వైద్యం చేయడం వల్లే తమ తండ్రి మహేందర్‌రావు మృతి చెందినట్టు మృతుడి కూతురులు ఆరోపించారు. నిపుణులైన అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా ట్రీట్మెంట్ ఎలా చేశారని ప్రశ్నిస్తే, కేసు కాంప్లికేట్ అయిందని అయినా వైద్యం సరిగ్గానే చేశామని వైద్యులు పేర్కొన్నారని వెల్లడించారు. హాస్పిటల్ ఎదుట తమకు న్యాయం చేయాలని ధర్నా చేపట్టడంతో విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కాసులకు కక్కుర్తిపడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న బంధన్ హాస్పిటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రాణాలు కోల్పోయిన మృతుడి ముగ్గురు కూతుల్లతో హాస్పత్రి యాజమాన్యం రహస్య చర్చలు చేసినట్టు తెలుస్తోంది. హాస్పిటల్ వైద్యుల నిరక్ష ్యంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు ధర్నా చేయడంతో విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా వైద్యాధికారి బృందం హాస్పిటల్ కి వెళ్లి విచారణ చేపట్టింది. గతంలో బంధన్ హాస్పిటల్‌లో వైద్యం వికటించిన బాధితులు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న 'బంధన్' ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని బాధితులు, నగరవాసులు కోరుతున్నారు.






## జాతీయ సేవాపథకం వాలంటీర్లుగా కేయూఎన్ఎస్ఎస్ విద్యార్థులు

*ఎడ్యుకేషన్ కేయూ, మే 12 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ, బయో టెక్నాలజీ విభాగ ఇద్దరు జాతీయ సేవా పథకం వాలంటీర్ లు శ్రీజా జాదవ్, గుజ్జర వికాస్ తేజ మే 15, 16 వ తేదిలలో కర్ణాటక లోని, మంగళూర్‌లోని ఎనెపోయా డీమ్డ్ యూనివర్సిటీలో జరుగు "ఐకాన్ యూత్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ - 2025" కు ఎంపిక అయినట్టు, విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా బయో టెక్నాలజీ విభాగ అధిపతి డాక్టర్ టి. శాస్త్రి, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ టి. రాధిక, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.






### ఉరుములు మెరుపుల వర్షాల పట్ల

# ప్రజలు ఈ రక్షణ చర్యలు పాటించాలి.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి.**

*వరంగల్ కలెక్టరేట్ మే 12 ప్రభాతవార్త :*

ఉరుములు మెరుపులతో వర్షాలు కురిసే సమయంలో బహిరంగ ప్రదేశాలలో ఉండే ప్రజలందరూ తప్పనిసరిగా రక్షణ చర్యలు పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలు సూచనలు చేశారు. సూచనలు చేశారు. వర్షం కురిసే సమయంలో చెట్టు కింద నిలబడరాదని, చెట్టు దగ్గర ఉండటం చాలా ప్రమాదకరం మెరుపు చామరాలు చెట్లను తాకే అవకాశం ఉందని సూచించారు. ఐరన్, లోహ వస్తువులకు దూరంగా ఉండండి వీటి ద్వారా మెరుపు ఆకర్షితమోవుతుందని తెలిపారు. నీటి ప్రాంతాల నుండి దూరంగా ఉండాలని, సరస్సులు, నదులు, చెరువులు వంటి నీటి ప్రాంతాలలో ఉండడం ప్రమాదకరమన్నారు. వర్షాలు కురిసే సమయంలో గొడుగు, రాడ్లు వంటివి ఉపయోగించవద్దని, బహిరంగ ప్రదేశాల్లో పరిగెడుతూ, నిలబడుతూ వద్దని, ఒకవేళ ఓపెన్ ప్రదేశంలో ఉన్నట్లయితే మీ రెండు కాళ్లు దగ్గరగా పెట్టుకుని భూమిపై కూర్చోవడం ద్వారా ప్రమాదాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించవదని, ఇవి మెరుపు ఆకర్షించే అవకాశం ఉంటుందన్నారు. వాహనం ఉంటే దానిలో ప్రవేశించండి కారు వంటి లోపల వాహనాల్లో ఉండడం సురక్షి తంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. భద్రమైన భవనాలు, లోపల ఉన్న వాహనాలు మెరుపు నుండి రక్షణ కలిగిస్తాయని, చెట్లు, గజిబిజి ప్రదేశాలు షెడ్లు వంటి తాత్కాలిక ఆశ్రయాలు సురక్షి తమైనవి కావని, ఐసోలేటెడ్ చెట్ల కింద నిలువద్దని సూచించారు. తడి నేలలు మెరుపు ప్రసరణకు అనుకూలంగా ఉంటాయి అందువల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గొలుసులు, గొడుగులు, సైకిల్ వంటి లోహపు వస్తువులు మెరుపు ఆకర్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అందువలన వాటికి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. తక్కువ ఎత్తు ఉన్న ప్రదేశంలో కూర్చోవాలని, భూమిపై పూర్తిగా పడుకోవడం ప్రమాదకరమని, గుంపుగా ఉండవద్దు వ్యక్తులు ఒకరినొకరు దూరంగా ఉండాలని సూచించారు. కారులో ఉన్నట్లయితే కారు తలుపులు మూసి లోపల ఉండాలని, లోహపు భాగాలను తాకవద్దని, బురద, తడి నేలపై నిలవరాదని నిపుణులు చెప్పినట్లు తెలిపారు. కాంపౌండ్ గోడలను ఆనుకొని నిలబడవద్దని, ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు వాడటం ఆపేయాలని, ఎరువు, స్టీల్ మెటల్ వాడే పనులు ఆపండి. ఎలక్ట్రిక్ పోల్స్ కి దూరంగా ఉండాలని, అందుకు జిల్లా ప్రజలందరూ అకాల వర్షాల వల్ల సంభవించే ప్రమాదాలను నివారించుటకు పైన సూచించబడిన రక్షణ తప్పనిసరిగా పాటించాలని



## నేరాలు-దారుణాలు

### చెట్ల పైకి దూసుకు వెళ్ళిన కారు-ఒకరికి తీవ్రంగా గాయాలు

*నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:*



అమ్మగూడెం గ్రామ సమీపం లోని పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు ప్రక్కన గల చెట్ల పైకి సోమవారం ప్రమాదవశాత్తు కారు వేగంగా వెళ్ళి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ముదిగొండ మండలం లోని మాధాపురం గ్రామంకు చెందిన వ్యక్తికి తీవ్రంగా గాయాలైనట్లు తెల్సింది.

### గంజాయి కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్: సిఐ

*కారేపల్లి మే 12 ప్రభాతవార్త :*

సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద గంజాయి తో పట్టుబడ్డ వాలిపిరెడ్డి రాజ్ కమల్ తో పాటు మరో వ్యక్తి అరెస్ట్ చేసినట్లు కారేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సోమవారం సాయంత్రం కారేపల్లి ఎస్సై రాజారామ్ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా బ్యాగులో 2 కేజీల ఎండు గంజాయి గుర్తించారని తెలిపారు. మరింత లోతుగా విచారించగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ప్రాంతానికి చెందిన నిందుతుడు రాజ్ కమల్ (27) గతంలో ఇల్లందు, కారేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు హత్య కేసుల్లో ప్రధాన నిందుతుడని, అదేవిధంగా ఖమ్మం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఒక గంజాయి కేసులో నిందుతుడిగా వున్నట్లు గుర్తించిట్లు తెలిపారు. కొత్తగూడెం ప్రాంతానికి చెందిన మరో నిందుతుడు కుంజా దిలీప్ (28) అని తెలిపారు. గంజాయి విక్రయించేందుకు సోమవారం సాయంత్రం కారేపల్లి క్రాస్ రోడ్డులో వేచి చూస్తున్న క్రమంలో పెట్రోలింగ్ పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. వారి నుంచి రెండు కేజీల గంజాయి ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కారేపల్లి పోలీస్ స్టేషన్ లో ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

*బూర్గంపహాడ్, మే 13,ప్రభాతవార్త:*

అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను బూర్గంపాడు పోలీసులు ఆదివారం రాత్రి పట్టుకున్నారు. ఈ విషయంపై ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి సమయంలో అదనపు ఎస్సై నాగబిక్షం సిబ్బందితో కలిసి పెట్రోల్ చేస్తున్న క్రమంలో బూర్గం పహాడ్ గ్రామ పరిధిలోని సంజీవరెడ్డి పాలెం ప్రధాన కూడలి వద్ద అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు లక్ష్మీపురం ప్రధాన కూడలిలో మరో ట్రాక్టర్ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్ల డ్రైవర్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### ప్రణాళిక లేని మిషన్‌భగీరథ అధికారుల పనితనం

**-ఎండాకాలం వేళ మంచినీటికు ప్రజలు దూరం**

**-దాహంతో అలమటిస్తున్న ప్రజానీకం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మిషన్ భగీరథ అధికారుల ప్రణాళిక లేని పనితనం వలన ఎండాకాలం వేళ మంచినీటికి ప్రజలు దూరం అయ్యారని, మంచినీటి ఎద్దడితో అలమటిస్తున్నారని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తెల్లం హరికృష్ణ సోమవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా దుయ్యబట్టారు. గత కొన్ని వారాలుగా తాగునీటి సరఫరా నిలిచిపోయినట్లు స్థానికులు చెబుతున్నారని, ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన మిషన్ భగీరథ ప్రాజెక్టు లక్షలాది రూపాయల వ్యయంతో అమలవుతున్నా, అధికారుల నిర్లక్ష్యంతో నేటికీ నిశ్చితమైన ఫలితాలు అందడం లేదని, ఇందుకు సంబంధించిన తక్షణ చర్యలు తీసుకొని, బాధ్యతవహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారని, లేదంటే ప్రజలు బహిరంగంగా ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు.

# సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా ఐటీడీఏ యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు, ట్రైకార్ రుణాలు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, గిరిజన భూములకు సౌర విద్యుత్ ద్వారా కనెక్షన్ ఇప్పించుట కొరకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. అశ్వరావుపేట మండలం చెందిన ధర్మయ్య తమ పొలంలో బోరువేలు వేయించుకోవడానికి పర్మిషన్ ఇప్పించుట కొరకు, దమ్మపేట మండలం కు చెందిన శ్యామల పోడు భూములకు పట్టాలు ఇప్పించుట కొరకు, అదే మండలానికి చెందిన లక్ష్మణరావు టెట్ డీఎస్సీ కోచింగ్ ఇప్పించుట కొరకు, అన్నపురెడ్డిపల్లి మండలం కు చెందిన వెంకటమ్మ ఎల్ టి ఆర్ భూముల సమస్యలు పరిష్కరించుట కొరకు, దుమ్ముగూడెం మండలం కు చెందిన సోడే వీరయ్య దుమ్ముగూడెం నుండి కొత్తపల్లి గ్రామానికి వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించుట కొరకు, బూర్గంపాడు మండలమునకు చెందిన సత్యనారాయణ డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించుట కొరకు, భద్రాచలానికి చెందిన చరణ్ ల్యాప్టాప్ కొనుగోలు చేసి ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఆర్.సి.ఓ గురుకులం అరుణకుమారి, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఎస్ఓ భాస్కరన్ , ఏపీ ఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఉద్యానవనాధికారి ఉదయ్, కొండ రెడ్ల అధికారి నరేష్, మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, జేడీఎం హరికృష్ణ, హెచ్ ఈ ఓ లింగా నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌమ్య,మరియు ఇతర విభాగాల సిబ్బంది జోగారావు, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అసలైన అరులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**-షెడ్యూల్ కులాల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**




దుమ్ముగూడెం మండలంలో ములకపాడు సెంటర్ నుండి ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలు వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారీ ప్రజా ప్రదర్శన ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ప్రజా ప్రదర్శన ధర్నా లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలం లో 37 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను అధ్యయనం చేసి అనంతరం సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయం ముందు సమస్యలు పరిష్కారం చేయాలని ధర్నా నిర్వహించడం జరుగుతుందా అన్నారు. ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ వెంటనే నిధులు విడుదల చేసి ఆ ప్రాంత రైతులందరికీ సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా తాలిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువ మరమ్మతులు చేయించి చివరి భూములకు సాగునీరు అందించాలని, ఆ ప్రాంత రైతులు సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. అరులైన అసలైన నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలో మిగిలిపోయిన పోడు రైతులకు హక్కు పత్రాలు ఇచ్చి త్రీఫేస్ కరెంట్ వ్యవసాయ బోర్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కొత్త రేషన్ కార్డులు అరులైన వాళ్లందరికీ పెన్షన్లు మరియు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ రైతులకు రుణమాఫీ రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని అధికారులకు హెచ్చరిక చేశారు. లేదంటే రారన్న రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని అవసరమైతే ప్రభుత్వ కార్యాలయం ముందు వంటావార్పు కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరిక చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా ఈ ఎండాకాలంలో త్రాగునీరు అందడం లేదని కొన్ని గ్రామాలకి అసలు పైపులైన్లు కనెక్షన్ ఇవ్వలేదని వెంటనే కనెక్షన్ ఇచ్చి త్రాగునీరు అందించాలని గుర్తు చేశారు. అదేవిధంగా గత 40 సంవత్సరాల నుండి ఛత్తీస్ఘడ్ నుండి వచ్చిన ఆదివాసీలకు షెడ్యూల్ కులాల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని స్థానిక అధికారులను అదేవిధంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎందుకంటే కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వలన వాళ్ళ పిల్లలు చదువులు ఆగిపోవడం జరుగుతుందని అదేవిధంగా సర్టిఫికెట్ లేకపోవడం వలన పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వడం లేదని అధికారులకు గుర్తు చేశారు వెంటనే క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇచ్చి సమస్యను పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి అధికారులకు సూచన చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సత్యనారాయణ, వాగే ఖాదర్ బాబు, కొమరం చంటి,మర్మం సమ్మక్క, కూరం వీరభద్రం, సోయం నాగమణి, పూనెం శోభారాణి, మాజీ సర్పంచ్ లు మీడియం జయ, కనకదుర్గ, కల్లూరి దేవి, మాజీ సర్పంచ్ గుడ్ల రామ్మోహన్ రెడ్డి, కుమ్మరి కుంట్ల సాంబశివరావు, కల్లూరి వీరభద్ర,కాక కృష్ణ, తెల్లం ధర్మయ్య, యానబోయిన వెంకట నరసయ్య, వర్స చిన్నారావు, మడకం విజయలక్ష్మి, కటోజ్ గోవర్ధన్, పాయం హరిబాబు ఇంకా తదితరులు పాల్గొన్నారు

# కట్ట మైసమ్మ దేవతకు శాంతి పూజలు

**-తల్లి చల్లంగా చూడమ్మా మా ఊరి దేవత నువ్వు అమ్మ**

**సారపాక, మే 13 ,ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక సుందరయ్య కాలనీలో ఉన్న చెరువు కట్టపై పూర్వం నుండి ఉన్న కట్ట మైసమ్మకు పూర్వం నుండి రైతులు, పాత సారపాక గ్రామస్తులు, కట్ట మైసమ్మను ఆరాధ్య దైవంగా పూజిస్తున్న క్రమంలో గత 30 సంవత్సరాల క్రితం చెరువును సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో కొంతకాలంగా కట్ట మైసమ్మ దేవత కు పూజలు నిలిపివేయడం ద్వారా సుందరయ్య కాలనీలో నివసించే గ్రామస్తులకు కీడు చోటు చేసుకోవడం జరుగుతుందని సుందరయ్య కాలనీ గ్రామస్తులు కట్ట మైసమ్మ బోనాలు సమర్పించి జాతర నిర్వహించాలని ఉద్దేశంతో గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రతి సంవత్సరం కట్ట మైసమ్మ కు బోనాలు సమర్పిస్తూ జాతర నిర్వహిస్తుండగా కట్ట మైసమ్మ దేవతకు గుడి కట్టించాలని ఆలోచనతో నిమ్మకాయల అనంతలక్ష్మి పూనుకొని కట్ట మైసమ్మ దేవతకు భక్తుల సహకారంతో ఆలయాన్ని నిర్మించి తానే ముందుంటూ అడుగులు వేస్తున్న క్రమంలో గ్రామంలో మరల అక్కడక్కడ మరణాలు సంభవిస్తున్నాయి అనే ఆలోచనతో నిమ్మకాయల అనంతలక్ష్మి ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ దేవతకు శాంతి పూజ నిర్వహించగా శాంతి పూజలో పలువురు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో కట్ట మైసమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు.. సుందరయ్య కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు.




# సాయి మందిరానికి లక్ష విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి సోమవారం నాడు లక్ష రూపాయలు విరాళంగా అందినది. ఉదయం బాబా వారికి మేలుకొలుపు హారతి అనంతరం దాత బోడపాటి వల్లభ రావు తన కుమార్తెతో కలిసి ఒక లక్ష రూపాయలను తన సోదరుడు కీర్తిశేషులు బోడపాటి అప్పా కృష్ణ వెంకటేశ్వర్ పేరున శాశ్వత అన్నదానానికి విరాళం సొమ్మును ఆలయ ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు లకు అందించారు. దాత ఇచ్చిన సొమ్మును ఫిక్స్ డిపాజిట్ లో వేసి దానిపై వచ్చు వడ్డీతో వారు కోరిన విధముగా సంవత్సరంలో ఒక్కరోజు అన్నదానం నిర్వహిస్తామని ప్రధాన కార్యదర్శి తెలిపారు. అనంతరం దాతను శాలువాతో సత్కరించి బాబా వారి చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆకెళ్ళ శ్రీరామ్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో మంచినీటి ఎద్దడి ప్రభుత్వ వైఫల్యమే

**-వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి మంచినీటిని సరఫరా చేయాలి**

**-దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల కేంద్రంలో సోమవారం మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ కన్వీనర్ కో.కన్వీనర్ కణితి రాముడు,ఎం.డీ.జానిపాషాలు మాట్లాడుతూ ... మండలంలో మంచినీటి ఎద్దడి నివారణకు చేపట్టాల్సిన చర్యల్లో ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని, గతప్రభుత్వం ప్రజల దాహార్తి కొరకు చేపట్టిన భగీరద ను సైతం కాపాడుకోలేని దుస్థితి దాపురించిందని, వేసవి తాగునీటి ఎద్దడి పై ముందుచూపు లేని ప్రభుత్వం, గత ప్రభుత్వం లో ప్రవేశపెట్టి ప్రజల దాహార్తిని తీర్చిన భగీరథ పథకాన్ని నీరుగార్చి ప్రజల గొంతెండ పెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రజా పాలకులు గోదావరి పరివాహక ప్రజల జీవనాడిగా ఉన్న గోదావరినే ఎండబెట్టారంటే ప్రజలపై ఈ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఎంత ఉందో అర్థం అవుతుందని, తక్షణమే యుద్ధ ప్రాతిపదికన భగీరథ పైపు లైన్ల ద్వారా గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పాలనలో ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా అంతరాయంలేకుండా నిరంతరం ఇవ్వలనే లక్ష్యం తోటి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీటి సరఫరా చేసి ప్రజల దాహార్తిని నిరంతరం ఎటువంటి ఆటంకాలు కలగ కుండా కేసీఆర్ పాలనలో అందిస్తే ప్రజా ప్రభుత్వం పేరుతోటి అధికారంలోకి వొచ్చిన ఏడాది లోనే అన్ని పథకాలకు స్వస్తి పలికినట్లేనని, భగీరథ పథకాన్ని సైతం పట్టింపులు లేకుండా చేసి మండలంలోని అన్ని గ్రామాలకు మంచినీటి ఎద్దడికి కారణం అయిందని ఆరోపించారు. ఇప్పుటికైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు తక్షణమే మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజు గ్రామాలకు నిరంతరాయముగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గతంలో ఏవిధంగా అయితే మంచినీరు సరఫరా జరిగిందో అదే విధముగా మంచినీటి సరఫరా చేపట్టి ప్రజల దాహార్తిని తీర్చాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను ప్రజల పక్షాన కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి,పార్టీ నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, వాగే వెంకటేశ్వరావు, తురుబాక మాజీ సర్పంచ్ బుక్యా చందు, తంత్రపల్లి వెంకటేశ్వరావు, వాగే కిట్టు, కుమ్మరికుంట సూర్య, బిలపాటి లక్ష్మణరావు, బానోతు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి క్రికెట్ పోటీల్లో విన్నర్‌గా బెల్లంపల్లి రీజియన్ టీం

కొత్తగూడెం, మే 12 – ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్‌ఓని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్ (క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్) సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌తో ముగిసింది. చివరిరోజు కొత్తగూడెం రీజియన్ టీంతో బెల్లంపల్లి రీజియన్ టీం తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రీజియన్ టీం 20 ఓవర్లకు 09 వికెట్లు కోల్పోయి 129 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించాక బెల్లంపల్లి రీజియన్ టీం 05 వికెట్లు కోల్పోయి 130 పరుగులు సాధించి విజయం సాధించింది. గత సంవత్సరంలో కూడా బెల్లంపల్లి రీజియన్ టీం ఈ ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్ లో గెలుపొందింది. 2024 సంవత్సరంలోనీ ట్రోఫీ కూడా విజేతగా నిలిచి రెండు పర్యాయాలు విజేత నిలిచింది, 2025 సంవత్సరంలో నిర్వహించే టోర్నమెంట్ లో కూడా విజేతగా నిలిచినట్లయితే క్రీసెట్ టోర్నమెంట్ ట్రోఫీ ని మూడు పర్యాయాలు గెలిచిన టీంగా అర్హత పొంది ట్రోఫీని అందుకుంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణరావు పాల్గొని విన్నర్స్, రన్నర్స్ టీంలకు బహుమతులను బహూకరించారు. అలాగే సీనియర్ ఎగ్జిక్యూటివ్ టీంల పోటీలలో కూడా బెల్లంపల్లి రీజియన్ టీం



గెలుపొందింది. రన్నర్ ఆఫ్ టీంగా కొత్తగూడెం రీజియన్ టీం నిలిచారు. అలాగే మహిళా ఎగ్జిక్యూటివ్ టీంలలో కొత్తగూడెం ఏరియా మహిళా ఎగ్జిక్యూటివ్ విజేతగా నిలవగా బెల్లంపల్లి మహిళా ఎగ్జిక్యూటివ్ టీం రన్నరప్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌తో పాటు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, జిఎం (సిపిపి) మనోహర్, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, కమిటీ మెంబర్ పాలడుగు శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఆళ్ల గురుప్రసాదరావు సంస్మరణ సభ

కొత్తగూడెం టౌన్, మే 12 – ప్రభాతవార్త:



సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ మాజీ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావు సమస్మరణ సభ మంగళవారం కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్బులో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఇండియన్ లాయర్ల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ నేడొక ప్రకటనలో తెలిపారు. సమస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య పాల్గొంటున్నట్లు తెలిపారు. పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, న్యాయవాదులు పాల్గొని సమస్మరణ సభను జయప్రదం చేయాలనీ సాబీర్ కోరారు. నేడు సిపిఐ భద్రాద్రి జిల్లా కౌన్సిల్ సమావేశం : భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సమావేశం మంగళవారం మధ్యాహ్నం తాటిపల్లి రెసిడెన్సీలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నేడొక ప్రకటనలో తెలిపారు. సమస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య పాల్గొంటారని, జిల్లాలోని వివిధ మండలాల్లో బాధ్యత వహిస్తున్న సిపిఐ కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, ఆహ్వానితులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని పాషా కోరారు.

# మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

### - అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న గ్రామాలకు చెడ్డ పేరు...!
### - పట్టించుకునే నాధుడే లేరా..?

వైరా, మే12, ప్రభాతవార్త:




వైరా మండల పరిధిలో అక్రమ మదనయం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. అడిగే వారు లేకపోవడంతో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి బెల్టు షాపుల నిర్వాహణ నిలువుటద్దంగా నిలుస్తుంది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాతకి స్థానిక ఎమ్మెల్యే మండల పరిధిలో గ్రామాలు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. కొన్ని గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. ఇలాంటి అక్రమ మద్యం విక్రయాలతో ఉన్న మంచి పేరు కాస్త పోతుంది. మండల పరిధిలో అక్రమ మదనయం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. అడిగే వారు లేకపోవడంతో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు బెల్టుషాపులను నిర్వహిస్తున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా మద్యాన్ని ఇష్టం వచ్చినట్లుగా షాపుల్లో నిర్వహిస్తున్నారు. బయటకు కిరాణా షాపుల పేర్లతో చెలామణి అవుతూ అంతర్గతంగా మద్యాన్ని విక్రయిస్తున్నారు. అధికారులు సైతం ఈ అక్రమ విక్రయాలను అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇలాంటి చీకటి వ్యాపారాలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందనేది బహిరంగ రహస్యం. బయటకు వెళితే తాగుబోతుల వీరంగం ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు సైతం ఏం చేస్తున్నారనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. అయినా తమకేమి పట్టిందిలే అన్న విధంగా ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి అక్రమ దందాలకు చెక్ పెట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### ఎక్సైజ్ అధికారులకు పట్టదా...?

అక్రమంగా మదనయం విక్రయాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. వివిధ షాపుల పేరుతో అక్రమ మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. అయినా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఎందుకని ప్రజలు మండిపడుతున్నారు. ఒకవేళ ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఈ అక్రమ క్రయవిక్రయాలను ప్రోత్సహిస్తున్నారా అనే సందేహాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ఇలాంటి అక్రమ మద్యం విక్రయాలను అడ్డుకోవాలని స్థానికులు వేడుకుంటున్నారు.

### ప్రజల అవస్థలు...

అక్రమంగా మద్యం విక్రయాలు సాగుతుండటంతో తాగుబోతులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. సామాన్య ప్రజల ముందే మద్యాన్ని విక్రయిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాగుబోతులు తాగి రోడ్డుపై ఎక్కడబడితే అక్కడ వీరంగం సృష్టిస్తున్నారు. దీంతో స్థానికంగా అనేక ప్రమాదాలు, దాడులు జరిగిన సంఘటనలు చాలానే ఉన్నాయని స్థానికులు తెలుపుతున్నారు. ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి మదనయం విక్రయాలను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం, మే 12 – ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.... కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని గాజుల రాజాం బస్తీలో నివాసం ఉంటున్న ఆగుళ్ల మల్లేశం వీధి వ్యాపారం చేసుకుంటూ తన తన కుటుంబాన్ని పోషిస్తున్నానని, తాను ఒక వికలాంగుడు కావున దివ్యాంగుల కోటాలో తనకు వాహనం మంజూరు చేయాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి డబ్ల్యు ఓ అధికారికి ఎండార్స్ చేశారు. ములకలపల్లి మండలం చాపరాల పల్లి గ్రామంలో నివాసం ఉంటున్న బానోతు కొండమ్మ, బానోతు ప్రతాప్, బానోత్ లచ్చిరాం, బానోతు భరత్ కుమార్‌లు, కొత్తగూడెం క్రాస్ రోడ్‌లో నివాసం ఉంటున్న వాయిలాల రాధిక, అక్షర చీట్ ఫండ్ భద్రాచలంలో చిట్స్, డిపాజిట్లు చేసిన బాధితులు, దమ్మపేట మండలం అక్కినేని పల్లి గ్రామంలో నివాసముంటున్న తుర్రం వెంకటేష్ లు విజ్ఞప్తులు అందించగా, అదనపు కలెక్టర్ సంబంధిత దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు నిమిత్తం అధికారులకు ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

కొత్తగూడెం, మే 12 – ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎం.పీ రామసహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం పర్యటనలో భాగంగా వచ్చిన సందర్భంగా సింగరేణి సంస్థలో, కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యలపై ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు ఐఎన్టియుసి నాయకులు, వారిని కలిసి మెమరాండం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులకు సొంతింటి పథకం అమలు చేయాలని, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే టాక్స్ చెల్లించాలని, వి.కే.7 ఓపెన్ కాస్ట్ మైన్ త్వరగా ప్రారంభించాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ లో గతంలో మాదిరిగా అన్ని రైళ్లు పునరుద్ధరించాలని సింగరేణి సంస్థలో ఉన్న అన్ని ఏరియాలకు సంబంధించిన అంశాలపై పార్లమెంట్లో మాట్లాడి పైన తెలిపిన సమస్య లను పరిష్కరించే విధంగా చూడాలని, వారిని కోరడమైనది, ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.



# గోల్డెన్ టెంపుల్‌లో పాల్వంచ విద్యార్థినిల నృత్య ప్రదర్శన

**- ప్రశంసించిన నిర్వాహకులు**



**పాల్వంచ, మే 12 – ప్రభాతవార్త:**

తమిళనాడు రాష్ట్రంలోని శ్రీపురం (వెల్లూరు)లో గల గోల్డెన్ టెంపుల్ వారి నారాయిని పీఠం సాంస్కృతిక వేదికపై పాల్వంచ శ్రీ సంతోషిని నాట్య నిలయం విద్యార్థి నీలు చేసిన నృత్య ప్రదర్శన అలరించింది. డ్యాన్స్ టీచర్ రమాదేవి నేతృత్వంలో 15 మంది నృత్య కళాకారులు ప్రహర్షిత, ప్రత్యూష ,యోషిత, ధాత్రి, యశశ్విత ,వర్షిని, తన్మయ, లోకాక్షిత, కీర్తన, జశ్విత ,మాన్విత, మీనాక్షి, చైత్రిక డాన్స్ టీచర్ రమాదేవి, సమత ఐదు నృత్యాలను ప్రదర్శించారు. సాంస్కృతిక కమిటీ విద్యార్థులను ప్రశంసించారు. నాట్యాచార్యుని దంప తులకు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. చిన్నారులకు స్వామివారి ప్రసాదం, ప్రశంసా పత్రాల ను అందజేశారు. విద్యార్థులు కుటుంబ సభ్యులకు గోల్డెన్ టెంపుల్ లో ఉచిత దర్శనం, వసతి, భోజన ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల ప్రదర్శన మంత్రముగ్ధులను చేసిందని ప్రశంసించారు.

# వరి ధాన్యం కొనుగోలులో సొసైటీపై ఆరోపణలు నిరాధారం

**- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల**

**- ఆరోపణలపై సోములుగూడెం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ తొలగింపు**



**పాల్వంచ, మే 12 – ప్రభాతవార్త:**

వరి ధాన్యం కొలుగోలులో పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ పై వస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని ముందస్తు చర్యగా సోములు గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిని తొలగింపు చర్యలు చేపట్టామని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సొసైటీ కార్యాలయంలో సోమవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ సొసైటీ ద్వారా ఐదు కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం మిల్లర్లకు పంపుతున్నామన్నారు. రైతులు విధిగా ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి తాలు లేకుండా,తేమ 17 శాతం ఎండబెట్టి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. నిబంధనల ప్రకారం వచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు విషయమై రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా నిబంధనలు అతిక్రమించినట్లయితే వారిపై చర్యలు తీసుకునేలా సొసైటీ పాలకవర్గ సభ్యులు పర్యవేక్షించాలన్నారు. దాన్యం కొనుగోలు పై వచ్చిన ఆరోపణలకు సొసైటీ ఎలాంటి సంబంధం లేదని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు కనగల నారాయణరావు, చౌగాని పాపారావు, భూక్య కిషన్, సీతవో జి లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి లక్ష్మీ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైశాఖ బుద్ధ పౌర్ణమి



**లక్ష్మీదేవిపల్లి, మే 12 – ప్రభాతవార్త:**

వైశాఖ బుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని కారుకొండ రామవరం గ్రామంలో బౌద్ధ ఆరామాలు దగ్గర బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుద్ధవందనం పంచశీల ప్రభోధం, ఇతర సాంస్కృతి కార్యక్రమాలు జరిగినవి. గౌతమ బుద్ధుని జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముందుగా గౌతమ బుద్ధుడిని విగ్రహానికి పూలమాలతో అలంకరించారు. గౌతమ్ బుద్ధుని బోధనలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆచరణీయమైనవని ప్రతి ఒక్కరూ నిజజీవితంలో ఉపయోగపడేలాగా ఆచరించే విధంగా ఉన్నవి జనరల్ సెక్రెటరీ ఆంతోటి నాగేశ్వరరావు, బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ భద్రాద్రి కొత్తగూడెం కమిటీ అధ్యక్షురాలు కొప్పుర్ల కమల రాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. బీద ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. బౌద్ధ ఆరాంర అభివృద్ధి కొరకు సింగరేణి యాజమాన్యం తరఫునుంచి సిఎస్ఆర్ నిధులు 20 లక్షల రూపాయలు సింగరేణి సీఎండీ ఎన్ బలరాం నాయక్, మంజూరు చేసినారు. వారికి వైశాఖ బుద్ధ పౌర్ణమి సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తూ. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరవనీయులు జిఎం పర్సనల్ ఐఆర్పియం కవితా నాయుడు, క్వాలిటీ జిఎం మేకల కనకయ్య, జి ఎం సి ఎం సి బత్తుల శ్రీనివాసరావు, డాక్టర్ ఇన్నయ్య, గోనె శ్రీకాంత్ఏజీఎం, కే అజయ్ కుమార్ డివైజియం, ఇంచార్జ్ చంద్రమోళి, డివైఎస్పి ఎక్స్ప్లోరేషన్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తుంపూరి శివ, అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసిన లయన్స్‌క్లబ్ సభ్యులు

**వైరా,మే12,ప్రభాతవార్త:**

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా 2009లో ప్రారంభించి మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ఇప్పటివరకు 40వేల కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది. ఈ హాస్పిటల్ ద్వారా ఉమ్మడి కమ్మం జిల్లా వరంగల్, పక్క రాష్ట్రం అయిన ఏపి నుండి కూడా అనేక వేల మంది నిరంతరం వైద్యసేవలు పొందుతున్నారు. ఈ హాస్పిటల్ ద్వారా ముగ్గురు క్వాలిఫైడ్ డాక్టర్లు, 20 మంది సిబ్బందితో అతి తక్కువ ఫీజుతో, అతి తక్కువ ఖర్చుతో కొంతమందికి పూర్తి ఉచితంగా కంటి వైద్యసేవలు అందించడం జరుగుతుంది. మా సంస్థ తరపున ఉచితంగా కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు, వీల్‌చైర్లు, ఫ్రీజర్ బాక్సులు, ల్యాప్‌టాప్‌లు అందించడం జరుగుతుంది. ఉచిత సేవలతో పాటు ఇన్ని వేల ఆపరేషన్లు నిర్వహించేటప్పుడు బిపి, షుగర్, గ్లాకామా పేషెంట్‌కి సహజంగానే చిన్న చిన్న ఇబ్బందులు వస్తాయి. వైరాలో ఉన్న ఏకైక స్వచ్ఛంద సంస్థ, ఉచిత కంటి చికిత్స నిర్వహించే సంస్థ కూడా మాదే. దానాని ఆధారంగా చేసుకొని అక్షిత పేపర్ ద్వారా మా మీద చెడు వ్రాతలు రాస్తూ డాక్టర్స్ ను బ్లాక్మెయిల్ చేస్తూ చెడు ప్రచారం చేస్తున్నారు. గతంలో కూడా ఇదే వ్యక్తి వేరే హాస్పిటల్ మీద కూడా చెడు వ్రాతలు రాస్తూ డాక్టర్స్ ను భయభ్రాంతులకి గురిచేస్తున్నారు. మాకు మీడియా మీద అపారమైన గౌరవం, నమ్మకం కూడా ఉంది. ఇటువంటి వైరాతో సంబంధం లేని తల్లాడ మండలానికి చెందిన చలపతిగౌడ్ అను వ్యక్తినత 2 పేపర్లను ఆసరా చేసుకొని డాక్టర్ల మీద చెడు ప్రచారం చేస్తున్నారు. ఈ అక్షిత పేపర్ ప్రభుత్వ గుర్తింపు ఉందా లేదా అని ఆరా తీయగలరు. అక్షిత తప్పుడు కథనాలు రాయడం ద్వారా మా హాస్పిటల్ ఇమేజ్, ప్రతిష్ట దెబ్బతింటున్నాయి. మా హాస్పిటల్ ద్వారా అనేక మంది వైద్యులు కూడా మా దగ్గర శిక్షణ పొందుతున్నారు. ఇటువంటి మంచి పేరున్న సంస్థ మీద కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. మా హాస్పిటల్ గురించి నిజానిజాలు తెలియాలంటే ప్రజల్లో ఆరా తీయగలరు. దయచేసి ఆ వ్యక్తి మీద తగు చర్యలు తీసుకోని మమ్మల్ని ఆ వ్యక్తి బారి నుండి కాపాడగలరని పోలీస్‌స్టేషన్‌లో లయన్స్‌క్లబ్ సభ్యులు ఫిర్యాదు చేశారు.




# బెజవాడ ఓపెన్ టెన్నిస్ లో రాణించిన పాల్వంచ టెన్నిస్ క్రీడాకారులు...

**పాల్వంచ, మే 12 – ప్రభాతవార్త:**



ఆదివారం నిర్వహించిన బెజవాడ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ పాల్వంచ (ఏటీపీ) కు చెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇరు రాష్ట్రాల జట్ల మధ్య జరిగిన పోటీలలో 60ప్లస్ విభాగంలో అన్నం వెంకటేశ్వర్లు, టీం విజేతలుగాను, 40 ప్లస్ విభాగంలో భాస్కర్ రావు, కబీర్దాస్ లు, 30 ప్లస్ విభాగంలో సతీష్, కృష్ణలు రన్నర్స్‌గాను నిలిచారు. ఈ సందర్భంగా బెజవాడ ఓపెన్ నిర్వాహకులు రాజేందర్ ప్రసాద్ ( ఐ ఆర్ టి ఎస్) మాట్లాడుతూ మొదటిసారి మా అకాడమీ ద్వారా నిర్వహించిన పోటీలలో ఇరు రాష్ట్రాల నుండి టెన్నిస్ అభిమానులు పాల్గొనడం మాకు సంతోషంగా అనిపించింది. అదేవిధంగా పాల్వంచ నుండి ఇంతటి గట్టి పోటీదారులు రావడం, మాకు ఎంతో ఆనందం కలిగించిందని తెలిపారు.

# దవాఖానాలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం....

**పాల్వంచ, మే 12 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు.. ప్రజల ఆరోగ్యరక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ దినోత్సవంనాడు గుర్తుచేసుకోవాలి అని హాస్పటల్ సూపరింటెండెంట్ అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమరాజు దొర, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ భగవాన్ రెడ్డి కుమారుని పంచకట్టు వేడుకల్లో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ, మే 12 – ప్రభాతవార్త:**

మహబూబాద్ తాసిల్దార్, పాల్వంచ స్థానికులు భీమవరపు భగవాన్ రెడ్డి కుమారుని పంచకట్టు, కుమార్తె ఓణీల అలంకరణ సందర్భంగా జరిగిన వేడుకల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ భూక్య కిషన్ కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం

## - 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

మధిర మే 12 ప్రభాతవార్త :

సంఘటిత సంఘటిత రంగ కార్మికులకు నష్టం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు వ్యతిరేకంగా ఉద్యమ పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని అఖిలపక్ష కార్మిక సంఘాలు వెల్లడించాయి. సోమవారం మధిర పట్టణంలో నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఐఎన్టీయూసీ ఏఐటీయూసీ సిఐటియు కార్మిక సంఘాల సమావేశం ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు కోరంపల్లి చక్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్న పిలుపులో భాగంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి వాటి అమలకు ప్రయత్నిస్తున్న చర్యలను తక్షణమే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష కార్మిక సంఘాలు ఈనెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను సంఘటిత సంఘటిత కార్మిక రంగాలను కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రంగానికి వ్యతిరేకంగా అమలు చేసేందుకు నిర్ణయించిన ఆ యొక్క చట్టాలను అమలు చేసి కార్మిక వ్యవస్థను నిర్వీర్యం చేయటం కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ కుట్రను అమలు చేయాలని చూస్తున్నదని అన్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్



,మిరియాల వెంకటరమణ గుప్తా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి, సిపిఎం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి శీలం నరసింహారావు కర్నాటి రామారావు ఐఎన్టీయూసీ మధిర పట్టణ అధ్యక్షుడు ఎస్కే బాజీ, వివిధ పార్టీల నాయకులు ధారా బాలరాజు ఐలూరి సత్యనారాయణ రెడ్డి దుంప వెంకటేశ్వర్ రెడ్డి చిలువేరు బుచ్చిరామయ్య అద్దంకి రవి నిడమానూరు వంశీ పాటిబండ్లసత్యంబాబు ఊట్ల కొండలరావు పడికంటి మురళి పాపినేని రామ నర్సయ్య తేలప్రోలు రాధాకృష్ణ చెరుకూరి వెంకటేశ్వరరావు పి రామకృష్ణారావు వి.రామకృష్ణ బాణావత్ రమణనాయక్ సూర్యదేవర కోటేశ్వరరావు గోపాలరావు, మైలవరపు శ్రీలక్ష్మి బాహటం వనజ ఎస్ కే జానీ, మైలవరపు చక్రి మాగం ప్రసాద్ కోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

## - తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబులు

## - భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం..

బోనకల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని లక్ష్మీపురం, రాయన్నపేట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. సోమవారం బోనకల్ మండలం లక్ష్మీపురం, రాయన్నపేట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.



భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 89, రాయన్నపేట గ్రామ రెవెన్యూ సదస్సులో 100 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు





వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.




# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - భవన నిర్మాణ కార్మిక సంఘాల జెపిసి పిలుపు

బోనకల్, ప్రభాతవార్త :



కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘాల జెఏసి నాయకులు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని సిఐటియూ కార్యాలయం వద్ద సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ.. భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం, ఇతర కార్మిక సంఘాల దశాబ్దాల పోరాట ఫలితంగా భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం1996, అంతరరాష్ట్ర వలస కార్మికుల చట్టం 1979, కాంట్రాక్ట్ చట్టం1970 తదితర 29 కార్మిక చట్టాలను సాధించుకున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ లను మార్చిందన్నారు. భారత కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టు వంటి ఈ నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 20న దేశవ్యాప్త సార్వ త్రిక సమ్మె చేయాలని జాతీయ కార్మిక సంఘాలతో పాటు రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు పిలుపు నిచ్చాయన్నారు. కావునా భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు యంగల ఆనందరావు, కిలారి సురేష్, సిఐటియూ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, షేక్ ఖాదర్ బాబా, గుగులోత్ నరేష్, ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, ఐఎన్టీయూసీ మండల కార్యదర్శి మేకల శరత్, భద్రునాయక్. గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో చట్ట పరిధిలో విధులు

## - ట్రాఫిక్ నేరాల నియంత్రణకు చర్యలు

## - మధిర పట్టణ సీఐ దోమల రమేష్ వెల్లడి



మధిర మే 12 ప్రభాతవార్త :

ఫ్రెండ్లీ పోలీసింగ్ ను అమలు చేస్తూనే చట్టపరిధిలో విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తామని మధిర పట్టణ సీఐ దోమలరమేష్ తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా ఎస్హెచ్ఓ గా మధిర పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిని విస్తరించడం జరిగిందని తెలిపారు. మధిర పట్టణ పరిధిలో ప్రత్యేకించి శాంతిభద్రతల అంశంతో పాటు ట్రాఫిక్, నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దుగా కలిగిన ఈ ప్రాంతంలో నేరస్తులు అక్రమం గా చోరీలు చేసేందుకు ప్రయత్నాలు అన్న నేపథ్యంలో సీసీ కెమెరా ల నిఘా నీడలో కట్టుదిట్టమైన పెట్రోలింగ్ వ్యవస్థతో అనుక్షణం పర్యవేక్షించడం జరుగుతున్నదని తెలిపారు. అలాగే నిషేధిత గంజాయి డ్రగ్స్ ఇసుక అక్రమ రవాణా, ఈ టీచింగ్ మహిళలపై అఘాయిత్యాలు వంటి అంశాలతో పాటు ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మధిర పట్టణ పరిధిలో చట్ట పరిధిని ధిక్కరించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతలను కాపాడడంతోపాటు అనుమానితుల జాడలు నేర సంబంధమైన అంశాలకు సంబంధించి సమాచారం ఉంటే తమకు తెలియజేయడం ద్వారా పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.

# నిర్మాణ రంగంలో దూసుకుపోతున్న 'ఎస్‌కేటీ'...

- 'దోసపాటి'కి లేరు ఎవరు సాటి...
- నమ్మకానికి నిలువెత్తు నిదర్శనంగా 'ఎస్‌కేటీ' సంస్థ
- పక్కా వాస్తు.. రిజిస్ట్రేషన్లతోనే ప్లాట్ల అమ్మకాలు
- సామాన్యులకు సైతం అందుబాటులో ధరలో...
- ప్రజల మన్ననలు అందుకుంటూ మార్కెట్‌లో సరికొత్త మార్క్
- సొంతింటి కల 'ఎస్‌కేటీ'తోనే సాధ్యం...



**కొత్తగూడెం, మే 12 – ప్రభాతవార్త:**
ఒక ప్రాంతం... పట్టణం.. మండల కేంద్రం, జిల్లా కేంద్రం.. ఇలా ఏదైనా ప్రాంతం మరింత అభివృద్ధి ఎందుతుంటే అక్కడ నిర్మాణ రంగం కొత్త పుంతలు తొక్కుతూ మరింతగా ముందుకు



సాగుతున్నట్లు అర్ధమవుతోంది. అయితే ప్రజల నమ్మకాన్ని చూరగొన ప్రజల ఆదరాభిమానాలు తెలుసుకొని వారి అబిరుచులకు అనుగుణంగా నిర్మాణాలు చేస్తూ సామాన్యుడు, మధ్యతరగతి వారు సైతం సొంతింటి కలను నెరవేర్చుకునేలా 'ఎస్‌కేటీ' సంస్థ అడుగులు వేస్తోంది.

"ప్రస్తుత పోటీ ప్రపంచంలో రోజురోజుకు వస్తున్న నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని... కన్‌స్ట్రక్షన్ రంగంలో నిలదొక్కుకోవాలంటే అంత ఆషామాషీ కాదనే చెప్పాలి... ఎందుకంటే కొత్తకొత్త డిజైన్లు, రోజుకొక రకం ఆఫర్లు.. పోటీ పడుతూ పరుగుల ప్రపంచంలో మన పక్కన ఉన్న వారి ఆలోచనలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ వారి ఆలోచనలకు మించి కష్టమర్లను ఆకర్షించేందుకు... వారికి నచ్చిన విధంగా డిజైన్లు అందించాలంటే కత్తిమీద సాములా అనే చెప్పాలి... అయితే అవన్నీ తమకు వెన్నతో పెట్టిన విద్య అంటూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ సత్తా చాటుకుంటున్నారు. ఖిఎస్కేటీ కన్‌స్ట్రక్షన్స్ఖి కంపెనీ... "ఎస్కేటీ అంటే ఒక నేమ్‌కాదు... ఒక బ్రాండ్... ప్రజల నమ్మకం.. తమను నమ్మి అపార్ట్మెంట్లో ఫ్లాట్లు కొన్న వారికి భరోసా కల్పిస్తూ తమకంటూ ఒక చెరగని ముద్ర వేసుకుంటున్నారు. శివరావోసశ్వరి కన్‌స్ట్రక్షన్స్.. నమ్మకమే పెట్టుబడి వ్యాపార అంటూ రంగంలో అడుగుపెట్టి అనతి కాలంలోనే అందరి మన్ననలు అందుకొని ఇప్పుడు ఒక మహావృక్షంలా ఎదిగింది ఈ కంపెనీ, ఆయన ఒక్కడే ప్రారంభించిన ఈ కంపెనీ ఇప్పుడు లాభల బాటలో నడుస్తోంది....క్వాలిటీలో తగ్గేదేలే... అంటున్న ఎస్కేటీ... ఎస్కేటీ కన్‌స్ట్రక్షన్స్ క్వాలిటీకే ఎక్కుకస్టమర్ల మన్ననలు అందుకుంటున్న ఖిఎస్కటీఖి అంచెలంచెలుగా ఎదుగుతున్న "శివకామేశ్వరి కన్‌స్ట్రక్షన్స్''ప్రాధాన్యత ఇస్తున్నారు. కస్టమర్ నమ్మకానికి అనుగుణంగా చాలా కాలం వరకు మన్నిక ఉండేలా ధర ఎక్కువైనా కానీ ఎక్కువ లాభాపేక్ష చూసుకోకుండా సరైన ధరలకే అపార్ట్మెంట్స్ నిర్మించి సామాన్య, మధ్యతరగతి వారు సైతం కొనుగోలు చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకునేలా ఎస్కటీ కన్‌స్ట్రక్షన్స్ ప్రోత్సహిస్తోంది.

ప్రస్తుత పోటీ మార్కెట్లో ఎవరూ కూడా సాహసించలేని ధరలను ప్రకటించి కేవలం తమ కష్టానికి ఫలితం మాత్రమే తీసుకుంటూ ప్రజల ఆదరాభిమానాలు అందుకున్నారు. ఎస్.ట్కేని సంప్రదిస్తే మీ సొంతింటి కల సాకారం అవుతుందని వారు నిరూపిస్తున్నారు. అందుకే. ప్రస్తుత కన్‌స్ట్రక్షన్ మార్కెట్లో ఎంత ఒత్తిడి.. పోటీ ఉన్నా కానీ వారు వాటన్నింటిని అవలీలలా దాటుకుంటూ అనుకున్న సాధిస్తున్నారు. తాముదోసపాటి.. కన్‌స్ట్రక్షన్లోఎస్కేటీ కన్‌స్ట్రక్షన్స్ అంటే అందరికీ గుర్తొచ్చేది దోసపాటి వెంకటేశ్వరరావు...విద్యారంగంలోఅడుగుపెట్టి అందరి ఆదరాభిమానాలు పొందిన దోనపాటి కుటుంబం ఒప్పుడు కన్‌స్ట్రక్షన్ రంగంలో కూడా సత్తా చాటుకున్నారు. చైర్మన్గా ఉన్న బాధ్యతలు నిర్వహిస్తున్న దోసపాటి వెంకటేశ్వరరావుకు చేదోడు వాదోడుగా తన సోదరుడి కమారుడు దోసపాటి క్రాంతి ఉంటూ పెదనాన్న బాటలో ముందుకు సాగుతున్నారు. నాణ్యత విషయంలో రాజీ, పడేదే లేదంటూ చెప్పకనే చెప్తున్నారు. తాము ఇప్పటి వరకు చెపట్టిన కన్‌స్ట్రక్షన్స్ అన్ని తమ పనితనానికి, కష్టానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని చెప్తున్నారు. ప్రజల కళ్లల్లో సంతోషం చూస్తే అదే తమకు వచ్చే లాభం అంటూ చెప్తున్నారుదోసపాటి క్రాంతి ఎస్కేటీ ఎండీ



దోసపాటి వెంకటేశ్వరరావు

## – సొంతింటి కల 'ఎస్‌కేటీ'తోనే సాధ్యం...

ఎవరికైనా సరే సొంత ఇల్లు ఉండాలని ఆశ ఖచ్చితంగా ఉంటుంది... ప్రస్తుత పోటీ ప్రపంచంలో బహుళ అంతస్తులు దర్శనమిస్తున్నాయి. ఇంటి స్థలాలకు రెక్కలొచ్చాయి. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మధ్యతరగతి వారు సొంతిల్లు కట్టుకోవడం, కొనుగోలు చేసుకోవడం కూడా కలగానే మారుతోంది... అప్పోసొప్పో చేసి లేదా తాము కూడగట్టుకున్న డబ్బులు పెట్టి ఎక్కడైనా జాగ అసలు ఆ ఏరియా రిజిస్ట్రేషన్ ల్యాండ్ అవునో కాదో.. అసలు ఆ ల్యాండ్ వారిదేనా.. ఏదైనా లిటిగేషన్లు ఉన్నాయా అని ఆలోచించాల్సి వస్తోంది... ఎక్కడా ఎలాంటి భరోసా కనిపించడం లేదు..." ఈ సమయంలో మన ముందుకు వస్తోంది పాతడిపో ఏరియాలోని కన్‌స్ట్రక్షన్ కంపెనీలు..సొంతింటి కలను సాకారం చేసుకోవాలని చూస్తున్నారా... అయితే మా వద్దకు రండి.. మీ కల నెరవేరుతుంది.. మీ కలను సాకారం చేసుకోవాలంటే ఇప్పుడే ముందడుగు వేయండి... అంటూ పక్కా రిజిస్ట్రేషన్ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పాత డిపో సూర్యోదయ స్కూల్ పక్కన ఉన్న అపార్ట్మెంట్లు అందరికీ ఆహ్వానంపలుకుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 యాక్టు వల్ల చాలా వరకు ప్లాట్లు, ఆపార్ట్మెంట్లు కొనుగోలు చేయాలంటే ఆందోళన చెందే వారి కోసం పక్కా రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్ సౌకర్యం కల్పిస్తోందని మీ ఎస్కేటీ కన్‌స్ట్రక్షన్ అంటూ ఎవరూ చేయని సాహసోపేతమైన నిర్ణయంతో అందరికీ అందుబాటులో ఉండే ధరలతో మార్కెట్లోకి అడుగుపెట్టి అందరి మన్ననలు అందుకుంటోంది. ఆ ఏరియాలో నూతనంగా నిర్మిస్తున్న అపార్ట్మెంట్లో పూర్తి వాస్తుతో పక్కా రిజిస్ట్రేషన్తో ఎలాంటి లిటిగేషన్లు లేని అపార్ట్ మెంట్లను మనముందుకు తీసుకొస్తున్నారు. ఇందులో ఎస్కేటీ కన్‌స్ట్రక్షన్స్ తరపున మధ్యతరగతి వారికి కూడా ఇల్లు అందుబాటులోకి తేవాలని ఆలోచనతో వారికి పూర్తి గ్యారెంటీతో బ్యాంకు రుణం పొంది ఇంటిని సొంతం చేసుకునే సదుపాయాలు కూడా కల్పిస్తున్నారు. జిల్లాకేంద్రమైన కొత్తగూడెం దినదినాభివృద్ధి చెందుతోంది. దీనికి తోడు సొంతిల్లు లేక అవస్థలు పడుతున్న మంచి వారికి ఇదొక అవకాశం అంటూ పలువురుచెప్పుకుంటున్నారు.

## – కష్టమర్లే మా దేవుళ్లు.. : దోసపాటి వెంకటేశ్వరరావు, ఎస్‌కేటీ చైర్మన్

కస్టమర్లే మా దేవుళ్లు... మా సంస్థ ఇంత ఉన్నతి సాధించిందంటే అది కస్టమర్ల ఆదరాభిమానాలే కారణం. వారి అభిరుచులకు అనుగుణంగా, వారి ఆలోచనలకు తగిన విదంగా ఇంటి నిర్మాణాలు చేస్తూ వారికి అందుబాటులో ఉండే ధరలకే విక్రయిస్తున్నాం. మేం చేస్తున్న పనిలో నిజాయితీగా ఉంటున్నాం కాబట్టే ప్రజలు మమ్మల్ని ఆదరిస్తున్నారు. వారికి ఎలాంటి అన్యాయం చేయకుండా, లిటిగేషన్ భూములు, కోర్టు వివాదాల్లో ఉన్న చోట్ల నిర్మాణాలు చేయకుండా వారికి పక్కా రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణాలు వచ్చే విధంగా ఆయా ప్రాంతాలను ఎంచుకొని సామాన్యుల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం. మాకు చాలా సంతోషంగా ఉంది.

## – అందరికీ అందుబాటు ధరలోనే ప్లాట్లు : దోసపాటి క్రాంతి, ఎస్కేటీ ఎండీ

ఎస్‌కేటీ సంస్థ ప్రధాన ఉద్దేశం కూడా ఇదే.. అందరికీ అందుబాటు ధరలోనే ప్లాట్లు విక్రయించాలన్నదే. సామాన్యుడు సైతం సొంతింట్లో ఉండాలన్న వారి కోర్కెలకు అనుగుణంగా మా సంస్థ నిర్మాణాలు చేసి ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కా రిజిస్ట్రేషన్లతో వారికి అందిస్తున్నాం. సామాన్యుల కల్లల్లో వచ్చే ఆనందం మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది.



దోసపాటి క్రాంతి







# అండర్ గ్రౌండ్ కాలువ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని ఆందోళన

ఖమ్మం కార్పొరేషన్ మే 11 ప్రభాతవార్త :

ఖమ్మం మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో 25 , 26వ డివిజన్ రహదారి మధ్యలో ఉన్న అండర్ గ్రౌండ్ కాలువ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని రెండు డివిజన ప్రజలు ఆందోళన చేపట్టారు . వానకాలం వస్తే చిన్నపాటి వర్షానికి కూడా మోకాలు లోతులు నీరు వచ్చి చుట్టుపక్కల షాపుల్లోకి మరియు నివసించే ఇళ్లల్లోకి వాననీరు చేరి టూ వీలర్ బండ్లు , నాలుగు గిరాల బండ్లు కొట్టకపోవడం . అలాగే రోడ్డు పై తిరిగే ప్రజలకు , వాహనాలకు కూడా ఇబ్బందిగా ఉందని అనేకమార్లు మున్సిపాలిటీ కి సంబంధించిన ఆఫీసుల్లో అధికారులకు వినతిపత్రం రూపంలో తెలియజేసిన మా సమస్య మాత్రం పరిష్కారం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు . అందుకే రోడ్డుపైకి వచ్చి నిరసన తెలియజేశామని పేర్కొన్నారు . మున్సిపాలిటీకి పట్టణం సుందరి కరుణ కింద నిధులు వచ్చినా కానీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు . పాత కాలువను మూసివేయడం వలన ఈ పరిస్థితి వచ్చిందని కావున పాత కాలువను తిరిగి తెరిపించి పట్టణ సుందరీకరణలో 25 , 26 డివిజన్ లను కూడా భాగం చేయాలని కోరారు . ఆందోళన విషయం తెలుసుకున్న 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్ దంపతులు మరోసారి మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లి అధికారులతో మాట్లాడి వినతి పత్రాన్ని సమర్పించి వీలైనంతవరకు 25 , 26వ డివిజన్ రహదారి మధ్యలో ఉన్న అండర్ గ్రౌండ్ కాలువ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని విన్నవించుకున్నారు .






# ఆరోగ్య శాఖ మంత్రికి ఐఎన్టీయూసీ వినతి పత్రం...

**- ఉద్యోగుల సమస్యలను వివరించిన నాయకులు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

ఐఎన్టిసి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇటీవల ఖమ్మం వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహకు ఆ సంఘం నాయకులు సందీప్ నేతృత్వంలో వినతి పత్రం అందజేశారు. ప్రధానమైన సమస్యలు పరిష్కరిస్తూ తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలకు శంకుస్థాపన చేసి అనంతరం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో కలిసి ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తనిఖీకి వచ్చిన సందర్భంలో తెలంగాణ వైద్య ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం ఐఎన్టియుసి ఖమ్మం జిల్లా పక్షాన రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సందీప్ తమ సమస్యలను మంత్రి కి వివరిస్తూ, ఆరోగ్య శాఖలో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ వ్యవస్థని పూర్తిగా రద్దుచేసి కార్పొరేషన్ వ్యవస్థ ద్వారా ఉద్యోగులకు జీతాలు , జీవిత బీమా తో పాటు ఆరోగ్య భీమా రక్షణ చట్టాలు కల్పించాలని, కోరారు. రాత పరీక్ష పూర్తిచేసిన ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మసీ ఆఫీసర్ ,నర్సింగ్ ఆఫీసర్ తదితర పరీక్షా ఫలితాలు వెంటనే విడుదల చేసి వారికి పోస్టింగులు ఇవ్వాలని, కోరారు. నిర్మల్ జిల్లాలో కాంట్రాక్టు ఉద్యోగుల విధులు నిర్వహిస్తూ , ఆత్మహత్యకు పాల్పడిన వి భరత్ కుమార్ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా తో పాటు వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ,ఆశా కార్యకర్తలు 20 వేల రూపాయల నికర వేతనంతో పాటు ప్రభుత్వ ఖర్చుతో లైఫ్ ఇన్సూరెన్స్ , కుటుంబాలకు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రిగారికి విన్నవించారు. దీనిపై స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు అండగా నిలుస్తుందని మంత్రి సుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీ కృష్ణారావు, సభ్యులు రామకృష్ణ, మోబిన్, కవిత, తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్ కూతురుకు ఆర్థిక సహాయం

ఖమ్మం కార్పొరేషన్ మే 11 ప్రభాతవార్త :



ఖమ్మం టౌన్ సీనియర్ సభ్యులు వేమిశెట్టి భాస్కర్ ( లేట్ ) కుమార్తె వివాహము సందర్భంగా 11500/ రూపా యలు ఆర్థిక సహాయము చేయడం జరిగింది. భాస్కర్ గారి సతీమణి విజయలక్ష్మి కూడ ఖమ్మం అసోసియేషన్ కార్డు కలిగిఉన్నారు. కుటుంబ పెద్ద లేకపోవడం తో ఆర్థికంగా వారికి అండగా నిలబడేందుకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు వెంకట్ అన్న ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా టౌన్ నాయకులు కలిసి ఈ సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్టేట్ లినిదీ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా గౌరవ సలహాదారు అశోక్ లినిదీ గణేష్, జిల్లా కోశాధికారి తిరుపతి రావు, ఖమ్మం టౌన్ అధ్యక్షులు కమఠం రఘు, ప్రధాన కార్యదర్శి రేళీ బాబా, కోశాధికారి రంజిత్, సీనియర్ ఫోటోగ్రాఫర్ ప్రసాద్, మారగాని రాము భాగస్వామ్యులు అయ్యారు.

# ప్రణాళికాబద్ధంగా భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- మున్నేరు భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి చేయాలి**

**- సీతారామ , మున్నేరు భూ సేకరణ, ప్రత్యామ్నాయ లేఔట్ అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష**

ఖమ్మం, మే 12, ప్రభాతవార్త :



సీతారామ ఎత్తిపోతల పథకం, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు ప్రణాళికాబద్ధంగా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సీతారామ ఎత్తిపోతల పథకం, మున్నేరు నదీ భూ సేకరణ, ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధిపై జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన మొత్తం భూమి, వీటిలో అసైన్డ్ ప్రభుత్వ పట్టా ఎంత ఉంది, ప్రైవేట్ పట్టా భూమి ఎంత సేకరించాలో స్పష్టమైన సమాచారంతో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ భూమి ఎంత సేకరించాలో వివరాలు అందిస్తే ప్రత్యామ్నాయ భూములలో అటవీ పెంపకం చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలో మండలాల వారీగా సేకరించాల్సిన అటవీ భూమి, అసైన్డ్ ప్రభుత్వ భూములు, ప్రైవేట్ పట్టా భూముల వివరాలతో నివేదిక శుక్రవారం నాటికి అందించాలని కలెక్టర్ తెలిపారు. భూ సేకరణలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూముల సేకరణ సర్వే నిమిత్తం డిజిపిఐ ఆధునిక సర్వే యంత్రాలతో సర్వేయర్లతో కూడిన బృందాలను ఏర్పాటు చేసి జూన్ 12 నాటికి వివిధ కేటగిరీల వారీగా భూ సేకరణకు సంబంధించిన తుది నివేదిక తయారు చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి 11 విద్యుత్ స్తంభాలు, నాలుగు టవర్ లు షిఫ్టింగ్ కు సంబంధించిన ప్రతిపాదనలు అందించాలని, దీనికి అవసరమైన చెల్లింపులు విద్యుత్ శాఖకు వారం రోజులలో చేపట్టాలని, సంబంధిత పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అన్నారు. మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మే 25 నాటికి ప్రజలను క్షేత్ర స్థాయిలో తీసుకుని వెళ్లి లేఔట్ చూపించాలని అన్నారు. రాబోయే వర్షా కాలం లోపు నిర్ణీత పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎటువంటి గ్యాప్స్ ఉండటానికి వీలు లేదని, మున్నేరు నది రిటైనింగ్ వాల్ 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో పూర్తి స్థాయిలో పనులు ప్రారంభించాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం, ప్రత్యామ్నాయ లేఔట్ భూ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని దశల వారీగా అవసరమైన నిధుల వివరాలు త్వరగా చెల్లింపులు అయ్యేలా చూస్తామని అన్నారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇరిగేషన్ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ ఆదేశాలు..

**కదిలిన యంత్రాంగం, నగరంలో అక్రమ వ్యాపారాలపై కొరడా, ఏకకాలంలో II ప్రాంతాల్లోనీ ఇండల్లో సోదాలు, చిట్టి పండు, ఫైనాన్స్, గిరి గిరి వారిపై కేసులు నమోదు, లక్షల విలువ చేసే 728 పత్రాలు స్వాధీనం,**

క్రైమ్ ఖమ్మం మే 12 ప్రభాతవార్త :

జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు నగరంలో సోమవారం రోజంతా విస్తృతంగా తనిఖీలు దాడులు సోదాలు నిర్వహించారు, నగర ఏసిపి ఎస్ వి రమణ మూర్తి పర్యవేక్షణలో ప్రజలను పట్టిపీడిస్తున్న వ్యాపారాలపై కొరడా దులిపించారు, అక్రమ ఫైనాన్స్ అనధికార చిట్ఫండ్ నిర్వహిస్తున్న వ్యాపారుల ఇళ్లల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ఫైనాన్స్ గిరి గిరి వ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇళ్లల్లో శోదాల అనంతరం ఆరుగురు పై కేసులునమోదు చేశారు, ఏకకాలంలో 11 చోట్ల వివిధ ప్రాంతాల్లోని అధిక వడ్డీలతో ప్రజలను ఇబ్బంది పెడుతున్న వారిని సైతం గుర్తించారు, లక్షల విలువ చేసే 120 ఖాళీ బ్యాంకు చెక్కులు 570 ప్రాంసరీ నోట్లు 38 బాండ్లు కలిపి మొత్తం 728 పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నరూ చిట్ఫండ్ నిర్వాహకులకు తమ కష్టమర్లనుండి సేకరించిన డబ్బు చెల్లించకుండా ఇబ్బందులు పాలు చేయడం దాడులు నిర్వహించి ఫిర్యాదులపై పోలీసులు స్పందించారు, ఈనె పద్యంలో ఆరుగురును గుర్తించిన వారిలో ఈ చర్యలు తీసుకున్నట్లు నగర టౌన్ ఏసిపి రమణమూర్తి స్పష్టం చేశారు, ఇదిలా ఉండగా అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పు అని ప్రజల కూడా మోసపోవద్దని ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లో సంప్రదించవచ్చు అని సూచించారు, తెలిసి చేసిన తెలియక చేసిన తప్పే కాబట్టి ప్రజల్ని మోసగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి ఉండదని చట్టపరంగా చర్యలు తప్పు అని హెచ్చరించారు.

# కట్టు, మొట్ల వాగుల అభివృద్ధికి వేగవంతంగా చర్యలు

**- మణుగూరులో వాగులు, చెరువుల పూడికతీతకు**

**రూ. 3.21 కోట్లు సీఎస్ఆర్ నిధులు**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, మే 12 ః

మణుగూరు పట్టణంలోని కట్టువాగు, మొట్లవాగులలో సిల్ట్ తొలగింపు, అభివృద్ధి పనుల కోసం వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే వాగుల అభివృద్ధికి సింగరేణి సంస్థ సీఎస్ఆర్ ద్వారా రూ.83.25లక్షలు నిధులు మంజూరు ఇచ్చిందన్నారు. ఇరిగేషన్ ఆధ్వర్యంలో పనులు చేపట్టేందుకు షార్ట్‌టెండర్ల ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, ఇరిగేషన్‌శాఖ ఎస్ఈ పనులు చేపట్టేందుకు ప్రత్యేకశ్రద్ధ పెట్టారన్నారు. ఈ నెలలోనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి వాగుల్లో సిల్ట్ తొలగింపు పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. మణుగూరు పట్టణప్రాంతం నీటమునగకుండా అభివృద్ధి చేయడంతో పాటు పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మండలంలోని కోడిపుంజులవాగులో పూడికతీత పనులకు రూ.54.74లక్షల అంచనా వ్యయంతో ప్రతి పాధనలు సిద్దం చేసి కార్పోరేట్‌కు పంపినట్లు, అదేవిధంగా సమితిసింగారం చెరువు అభివృద్ధిపనులకు రూ.48లక్షలు, ఎర్రలక్ష్మయ్య కుంటకు రూ. 34.58లక్షలు, అన్నారం బొంతకుంటకు రూ.45.50లక్షలు, తిమ్మారెడ్డి కుంటకు రూ.25.33లక్షలు నిధులు ఇచ్చినట్లు పనులు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జరగనున్నట్లు మణుగూరు మండలం, పట్టణంలో వాగులు, చెరువులు అభివృద్ధి పూడికతీతకు రూ. 3.21 కోట్లు సీఎస్ఆర్ నిధులు సింగరేణి కంపెనీ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.




## ఈ నెల 15న వాహనాల వేలం

మణుగూరు, ప్రభాతవార్త, మే 12 ః

మణుగూరు ప్రొహెబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు గంజాయి, నాటుసారా కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహించనున్నట్లు మణుగూరు ఎక్సైజ్‌శాఖ సీఐ ఆర్.రాజిరెడ్డి సోమవారం తెలిపారు. ఈ నెల 15న ఉదయం 10గంటలకు ఎక్సైజ్ స్టేషన్ మణుగూరు నందు వేలంలో పాల్గొనదలచినవారు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## హామీలన్నీ అమలు చేస్తాం..

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ**

**- ప్రతి ఇంటికీ సంక్షమమే లక్ష్యం..**

కూసుమంచి, మే 12 ప్రభాతవార్త :



కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా 14 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది. మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వెలుతున్నామన్నారు. ఏ ఒక్కరూ అధైర్య పడొద్దని తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమం అందించడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో నరసింహారావు, కూసుమంచి ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఈ నెల 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 12 ః



ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలంలోని బీటీపీఎస్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 4లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా ఈ నెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించనున్నట్లు ఈ సమ్మెలో బీటీపీఎస్ కార్మికులు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. తొలుత బీటీపీఎస్ సీఈ బి.బిచ్చన్నను కలిసి సమ్మెనోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు, నైనారపు నాగేశ్వరరావు, జి.మోహన్‌రావు, కె.సుధాకర్, ఆర్.శ్రీను, సాంబయ్య, రవి, కృష్ణ, శ్రీను, తదితరులు పాల్గన్నారు.

## అప్రెంటీస్ మేళా విజయవంతం

మణుగూరు, ప్రభాతవార్త, మే 12 ః

మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో సోమవారం నిర్వహించిన నేషనల్ అప్రెంటీస్ మేళా విజయవంతమైనట్లు ఐటీఐ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.రవి తెలిపారు. ఈ అప్రెంటీస్‌మేళాకు 115మంది విద్యార్థులు హాజరుకాగా 45మంది ఎంపికయ్యారన్నారు. హైదరాబాద్‌కు చెందిన రాణి ఇంజన్‌వాల్స్, ఫెనెనెస్ట్ బిల్డింగ్ సిస్టమ్స్, వీఎల్ఆర్ ఫెసిలిటేటర్స్ తదితర కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఆయా కంపెనీల ఉద్యోగ వివరాలకు సంబంధించిన విషయాలు వివరించడం జరిగిందన్నారు. మారుమూల ఏజెన్సీలో ఐటీఐ చేసిన విద్యార్థుల కోసం ఏర్పాటుచేసే అప్రెంటీస్ మేళాలలో విద్యార్థులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణసాగర్ ఐటీఐ ప్రిన్సిపాల్ ధర్మాచారి, ఎన్ఎస్‌డీసీ విశ్వకర్మ, జిల్లా కోఆర్డినేటర్ పల్లవి, మణుగూరు ప్రభుత్వ ఐటీఐ సూరింటెండెంట్ పీఎన్.జ్యోతిరాణి, ఏటీవోలు జీవీ కృష్ణారావు, అంకం నర్సయ్య, మయ్యా శ్రీనివాసరావు, వేణుగోపాలనాయుడు, కంపెనీల ప్రతినిధులు ధర్మ, నవీన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## డ్రైనేజీలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

**- ఎంపిఓ వెంకటేశ్వరరావు**

పినపాక ప్రభాత వార్త, మే 12:



గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న డ్రైనేజీలు పూడ్చి ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు తెలియజేశారు. మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో డ్రైనేజీ శుభ్రం చేసే పనులను సోమవారం ప్రారంభించారు. పంట కాలువలకు,గ్రామాల్లో మురుగునీరు ప్రవహించే డ్రైనేజీలు పూర్చుడం వలన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు ఏమైనా సహించబోమన్నారు. ప్రతి ఇంటికి భూగర్భ జలాల పెరుగుదల కోసం ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**- మణుగూరులో రూ.20కోట్ల వ్యయంతో నిర్మించే పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, మే 12 ః



అన్నిరకాల అభివృద్ధే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్, వినాయకనగర్, బాలాజీనగర్, భగత్‌సింగ్‌నగర్‌లో రూ.20కోట్ల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీలు, సీసీరోడ్లకు శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం మారుమూల గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. మణుగూరు మున్సిపాలిటీలో అన్నిరకాల అభివృద్ధితో పాటు కనీససౌకర్యాలు పెంపొందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు రాష్ట్రప్రభుత్వం నుంచి పెద్దఎత్తున నిధులు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాదరావు, ఏఈఈ కె.సత్య, డీఈ వి.శ్రీనివాసరావు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, సతీష్, శివసైదులు తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# విద్యార్థి యువజన సంఘాలే దేశానికి వెన్నుముక

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.సారయ్య**

**ఇల్లెందు, అర్బన్, మే 12 ప్రభాతవార్త :**

ఇల్లందు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం లో ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారయ్య, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల మీరా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీం, పాల్గొని మాట్లాడుతూ దేశ స్వాసంత్రం కోసం, తెలంగాణ సాయుధ పోరాటంలో సైతం, ఎందరో విద్యార్థి అమరవీరుల త్యాగాల ఫలితంగా తెచ్చుకున్న తెలంగాణ పోరాటంలోనూ అఖిల భారత విద్యార్థి సమైక్య ఏ.ఐ.ఎస్.ఎఫ్ అఖిలభారత యువజన సమైక్యఏ.ఐ.వై.ఎఫ్ కు, ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఒకప్పుడు వైజాగ్ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ, బయ్యారం ఉక్కు ఖమ్మం జిల్లా ప్రజల హక్కు అంటూ ఎన్నో సుదీర్ఘ పోరాటాలు, విద్యార్థి, నిరుద్యోగ, సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఇల్లందు ప్రాంతంలో కూడా విద్యారంగా నిరుద్యోగ సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన విద్యార్థి యువజన సంఘాల నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జరుపుకుంటూ నూతన కమిటీని ఎన్నుకోవడం ఆనందకరంగా ఉందని ఈ ప్రాంతంలో విద్యార్థి యువజన సంఘాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలియజేస్తూ ఈ సందర్భంగా వారు నూతన కమిటీని ప్రకటించారు




ఏఐవైఎఫ్ ఇల్లందు పట్టణ కార్యదర్శిగా ఈర్ల రవి, అధ్యక్షుడిగా బొర్రాజు సాయికుమార్, పట్టణ ఉపాధ్యక్షుడిగా యాకేష్, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శిగా సాయి, అధ్యక్షుడి గా సాగర్, ఉపాధ్యక్షుడిగా అలెం సాయి, ఏఐవైఎఫ్ సమితి సభ్యులుగా కాసిం, ఇమ్రాన్ గుడిబండ్ల నవీన్, జనార్ధన్, కాశ బోయిన సాయి నీ ఎన్నుకోవడం జరిగిందని వారు ప్రకటించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఇల్లందు పట్టణ మరియు మండల కార్యదర్శులు బంధం నాగయ్య, ఉడుత ఐలయ్య, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి శ్రీను, గిరిజన సమైక్య నాయకులు గూగుల్ కృష్ణ, పార్టీ శాఖా కార్యదర్శులు బొబ్బిశెట్టి సత్యనారాయణ, బాసుపక రవి తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాల్లో ఇక మరింత భరోసా

**- స్వయం సహాయ సంఘాల సహకారం**

**- ప్రతి పాఠశాలలో ప్రత్యేక మౌలిక సదుపాయాలు**

**- శాశ్వత భవనాలకు రూ.2 లక్షల చొప్పున నిధుల విడుదల**

**- జిల్లా కేంద్రంగా నేటి నుండి శిక్షణ**

**అశ్వారావుపేట టౌన్, మే 12 ప్రభాతవార్త.**



జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన 225 మంది దివ్యాంగులకు ఇప్పటివరకు ప్రభుత్వం అందించే సేవలతో పాటు ఈ విద్యా సంవత్సరం ఆరంభం నుండి స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా మరింత పరిపుష్టి చెందే విధంగా విద్యాశాఖ సన్నాహాలు చేస్తుంది. ఈ క్రమంలో దివ్యాంగుల ఆర్థిక పరిస్థితి వారి తల్లిదండ్రుల ఆత్మస్థైర్యం పిల్లల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకునేందుకుగాను ఈ స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమన్వయంగా పనిచేస్తూ మరింత ముందుకు కొనసాగాలన్నదే విద్యాశాఖ ఉద్దేశం. జిల్లాలో గల 23 మండలాల్లో మొత్తం 30 భవిత కేంద్రాలు ఉన్నాయి. వీటిల్లో ఆరు శాశ్వత భవనాలు కాగా మిగతా 24 ఎంపిక చేయబడిన పాఠశాలలో నిర్వహించబడుతున్నాయి. వీటిలో 232 మంది విద్యార్థులు భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యలు అభ్యసిస్తూ ఉన్నారు. అదేవిధంగా 1891 మంది విద్యార్థులు సాధారణ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో వారి వారి సామర్థ్యాన్ని బట్టి 21 రకాల దివ్యాంగ స్థితినిబట్టి పాఠశాలల్లో విద్యా బోధన అందించడం జరుగుతుంది. అదేవిధంగా భవితా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులను తీర్చిదిద్దడం తోపాటు ప్రతి శనివారం వారికి కావలసిన విద్యను ఇంటి వద్ద అందించే విధంగా హోం బేసిక్ ఎడ్యుకేషన్ కూడా నిర్వహిస్తున్నారు. ఫిజియోథెరపీ క్యాంపులు. భవిత కేంద్రాలను మరింత ఆకర్షణంగా తీర్చిదిద్దేందుకు ఒక్కో భవిత కార్యాలయానికి రూ.2లక్షల రూపాయల చొప్పున నిధులు విడుదల చేశారు. వీటి ద్వారా దివ్యాంగులకు




అవసరమైన పరికరాలు, బోధన అభ్యసన సామాగ్రి, క్రీడా సామాగ్రి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వీటితోపాటు 2025 26 విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని సివిల్ వర్క్స్, రిపేర్లకు గాను పాఠశాలలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించనుంది. అదేవిధంగా వీరికి అందించే రవాణా బత్యం నిధులను స్వయం సహాయక సంఘాల ద్వారా ఆటోలు కొనుగోలు చేయించి వాటి ద్వారా వీరిని పాఠశాలలకు లేదా భవితా కేంద్రాలకు తరలించే విధంగా సమన్వయ సహకారంతో ముందుకు వెళ్లేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఫిజియోథెరపీ క్యాంపులు: జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 9 మంది ఫిజియోథెరపీ డాక్టర్ల ద్వారా 175 మంది విద్యార్థులకు వారానికి ఒకరోజు చొప్పున భవిత కేంద్రాల్లో క్యాంపులు నిర్వహించబడుతున్నాయి. ఎక్కడైనా భవిత కేంద్రానికి రాలేని విద్యార్థులు ఉంటే వారి ఇంటికి నేరుగా డాక్టర్లు వెళ్ళి వైద్య సహకారాన్ని అందిస్తారు. పరికరాలు ఉపకరణాల పంపిణీ:: దివ్యాంగులలోని స్థితిని నిర్ధారించి వారికి అవసరమైన పరికరాలు, ఉపకరణాలు ప్రతీ ఏడాది అందజేయబడతాయి. ఇందుకు గాను అలింకో సంస్థ ద్వారా ప్రత్యేక అసెస్మెంట్ క్యాంపు నిర్వహించి ఎంపిక చేయబడతారు. ఈ విధంగా 2024 25 విద్యా సంవత్సరంలో గుర్తించబడిన 288 మంది విద్యార్థులకు రూ.26లక్షలతో 348 పరికరాలు, ఉపకరణాలు గౌరవ కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయబడ్డాయి. విద్యార్థులకు అందించే సౌకర్యాలు: ఎంపిక చేయబడిన భవిత కేంద్రాల ద్వారా గాని, పాఠశాలలో విద్యార్థులకు గాని ట్రాన్స్ ఫర్డ్ ఎలివేషన్స్ రూ.5వేలు, ఎస్కార్డ్ అలవెన్స్ రూ.5వేలు, బాలికలకు ప్రత్యేకంగా స్టైఫండ్ రూ.2వేలతో పాటు రీడర్ ఎలివెన్స్ నెలకు రూ.60లు చొప్పున 10నెలలకు రూ.600లు అందజేయబడుతున్నాయి. జిల్లా కేంద్రంగా నేటి నుండి శిక్షణ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 23 మండలాల్లో గల 30 భవిత కేంద్రాలకు సంబంధించిన 36 మంది ఐఆర్పిలు జిల్లా వ్యాప్తంగా ఇటీవల ప్రత్యేకంగా కేటాయించబడిన 24 మంది స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకు నేటి నుండి 5రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. కెజిబివి పాల్వంచలో జరిగే ఈ శిక్షణ కార్యక్రమానికి ఐఆర్పిలు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు సకాలంలో హాజరు కావాలని డిఇఓ వెంకటేశ్వరా చారి ఒక ప్రకటనలో కోరడం జరిగింది.

# ఉపాధి హామీ కూలీల సంఘీభావం

**కారేపల్లి మే 12 ప్రభాతవార్త :**

ఆపరేషన్ సింధూర్ ను నిర్వహిస్తున్న భారత సైన్యానికి కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు సోమవారం మాదారం గ్రామంలో పెద్ద చెరువు ముక్తి వారి కుంట వద్ద పనిచేస్తున్న ప్రదేశం వద్ద జాతీయ జెండాలను చేత బట్టుకొని సంఘీభావం ప్రకటించారు. జమ్ము కాశ్మీర్ లో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గోరంట్ల మండలం కల్లి తండా గ్రామానికి చెందిన జవాన్ మురళీ నాయక్, మద్నూర్ మండల కేంద్రం పక్కన మహారాష్ట్ర బార్డర్ దేగ్లూర్ నగరానికి చెందిన జవాన్ సచిన్ యాదవ్ వనంజే లకు నివాళులర్పించి, వారి ఆత్మ శాంతికి 5 నిమిషాలు మౌనం పాటించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగ పలువురు మాట్లాడుతూ ఉగ్రవాదం హేయమైన చర్య అని, ఉగ్రవాదాన్ని అణచడానికి భారత సైన్యం చేస్తున్న కృషికి సెల్యూట్ చేస్తున్నామన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యుద్ధంలో వీరోచితంగా పోరాడుతున్న వీరులను కన్న తల్లిదండ్రులకు పాదాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాజీవ్ యువవికాసం ఇంటర్వ్యూలు

**ఇల్లెందు టౌన్, మే 12, ప్రభాతవార్త:**



రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్బిఐ బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న బీసీ లబ్ధిదారులు 673 మందికి నేడు ఇంటర్వ్యూ నిర్వహించనునట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ నేడు మామిడి చెట్ల బడి వద్దనున్న మెప్మా కార్యాలయంలో బ్యాంకర్లు, అధికారుల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ ఇంటర్వ్యూలకు ఉదయం 11 గంటల వరకు హాజరు కావాలని కోరారు.

# యువత అన్ని రంగాల్లో ముందుండాలి : డి.ఎస్.పి

**గుండాల మే 12 ప్రభాతవార్త :**



ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న యువత అన్ని రంగాల్లో ముందుండాలని ఇల్లందు డిఎస్పి చంద్రభాను అన్నారు. గుండాల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో సోమవారం ఇల్లందు డిఎస్పి చంద్రభాను పాల్గొని మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా గుండాలలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈ రోజుతో ముగిసిందన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్లో గుండాల,ఆళ్లపల్లి,కొమరారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని మొత్తం 40 జట్లు పాల్గొన్నాయి.ఈ 40 జట్లలో ఫైనల్ కు దామరతోగు మరియు చిన్న వెంకటాపురం జట్లు చేరుకోగా ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఫైనల్ మ్యాచ్ నందు రెండు జట్లు హోరాహోరీగా తల పడ్డాయి అన్నారు. రెండు జట్లలో దామతోగు జట్టు విజేతగా నిలిచిందని.మొదటి స్థానంలో నిలిచిన దామరతోగు జట్టుకు నగదు బహుమతిగా 15000/ రూపాయలు షీల్డ్ అందజేశారు.చిన్న వెంకటాపురం జట్టుకు ద్వితీయ బహుమతిగా 10,000/ల రూపాయల నగదు,షీల్డ్ అందజేశారు. మామకన్ను జట్టుకు తృతీయ బహుమతిగా 6000/ల నగదు, షీల్డ్ ను అందజేశారు.ఏజెన్సీ యువత చెడు మార్గాల జోలికి పోకుండా చదువు,క్రీడలపై దృష్టి పెట్టాలని అన్నారు. అసాంఘిక శక్తులకు సహకరించవద్దని కోరి తెచ్చుకొని ప్రమాదంలో పడవద్దుఅని యువతకు సూచించారు. ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని పోలీసులు తమ వంతు భాధ్యతగా క్రీడా పోటీలు, మెడికల్ క్యాంపులు, రోడ్డులు, కమ్యూనిటీ హాళ్లు,క్రీడాస్థలాల ఏర్పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించిన గుండాల సీఐ రవీందర్, యస్ఐ రవూఫ్ గుండాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.



# ఎండల తీవ్రతతో నిర్మానుష్యంగా రహదారులు

**- ఉష్ణోగ్రత పెరుగుదలతో ప్రజల ఇబ్బందులు**

**- గ్రామాల్లో తలెత్తుతున్న నీటి సమస్యలు**

కారేపల్లి, మే 12 ప్రభాతవార్త :



గత నాలుగు రోజులుగా ఎండల తీవ్రత అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు సింగరేణి మండలంలోని అనేక గ్రామపంచాయతీలలో మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరగడంతో జనం ఎండ వేడిమికి అల్లాడుతున్నారు సోమవారం 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదైనట్లుగా తెలుస్తుంది. ఒకవైపు ఎండ తీవ్రత, మరోవైపు ఉక్క పోత వేధిస్తుండడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఇటీవల గాలి దుమారంతో కురిసిన వర్షం అనంతరం ఉష్ణోగ్రతలు ఒకేసారి తారస్థాయికి చేరుకున్నాయి ఉదయం ఏడు గంటలకి ఎండ వేడిమి ప్రారంభమై మధ్యాహ్నా ప్రాంతాల్లో బయటకు వచ్చే అవకాశాలు లేకుండా పోయాయి.. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎండ తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశం ఉందని నిపుణులు ఇప్పటికే హెచ్చరిస్తున్నారు. గడిచిన రెండు రోజుల నుంచి రెండు నుంచి మూడు డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రెండు మూడు రోజులు పరిస్థితి ఇలాగే ఉంటుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇకపోతే గ్రామాల్లో రోజు రోజుకి నీటి సమస్య అధికమవుతుంది.. దీంతోకారేపల్లి ప్రధాన వీధులు నిర్మానుష్యంగా మారాయి. ఉదయం నుండే భానుడి ప్రతాపం చూపడంతో వృద్ధులు, పిల్లలు వేసవి తీవ్రత, వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు వగటి ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలపైన నమోదు కావటంతో ప్రజలు ఇండ్లు దాటి బయటకు రాలేకపోయారు. ఇతర గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే శీతలపానియాల వద్ద గుమిగూడుతున్నారు. ఎండలు మండే కొద్ది విద్యుత్ వినియోగం అధిక కావటంతో అనేక గ్రామాలలో ప్రజలు ఫ్యాన్లు, కూలర్లు, ఏసిల వినియోగం విపరీతంగా పెరిగింది. తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ఉక్కపోతతోనానా ఇబ్బందులు వడుతున్నారు. వేసవి తాపానికి తట్టుకునే క్రమంలో ప్రజలకు మండల వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూదాహం వేయకపోయిన తరుచుగా నీటిని త్రాగడంతోపాటుఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓఆర్యాస్ కలిపిన నీటిని తీసుకోవాలని సూచించారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు నిమ్మరసము కొబ్బరినీరు తాగాలన్నారు. అదేవిధంగారోజు తాగే నీటికన్నా అదనంగా రెండు లీటర్ల నీరు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవడం తోపాటు చిన్నారులు 65 ఏళ్ల పై బడినవృధ్ధులు ఆరోగ్యవిషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు ఉదయం 11 నుండి. సాయంత్రం 4 గంటల వరకు బయట ప్రయాణాలు చేయవద్దని మనిషి శరీరం 37 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు భరిస్తుందని ఆపై అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలుపుతున్నారు.

# నూతన ఎస్సైని కలిసిన వైరా మండల యాదవ సంఘం నాయకులు

వైరా,మే12,ప్రభాతవార్త:



వైరా నూతన ఎస్సైగా బాధ్యలు చేపట్టిన రామారావుని యాదవ సంఘం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కలిసి పనిచేద్దామని అన్నారు. పార్టీలకతీతంగా న్యాయబద్దంగా పనిచేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైరా యాదవ సంఘం మండల అధ్యక్షులు జవ్వాజి నాగరాజు యాదవ్, వైరా మండల యాదవ యువజన సంఘం అధ్యక్షులు తోటకూర వీరబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తోపుడు బండివద్ద దోసె తిన్న ఎంపి

అశ్వారావుపేట అర్బన్, మే 12 ప్రభాతవార్త:



హంగు ఆర్భాటానికి దూరంగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమయ్యే ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం ఉదయం మండల కేంద్రం అశ్వారావుపేటలో రోడ్డుపై పెట్టిన తోపుడు బండివద్ద టిఫిన్ తిన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఎంపి రామసహాయం రఘురామరెడ్డి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి వెళుతూ పోలీస్ స్టేషన్ రింగ్ సెంటర్ లో ఆగారు. రోడ్డు వెంట ఉన్న టిఫిన్ బండి వద్దకు ఓ సామాన్యుడి మాదిరిగా వెళ్లి హాఫ్ దోస, సింగల్ ఇడ్లీ తినగా సార్ భలే సింపుల్ అంటూ స్థానికులు ఒకింత ఆశ్చర్యంగా చూశారు. అక్కడున్న స్థానిక ఆదివాసీ యువతను ఆప్యాయంగా పలకరించగా వారంతా ఎంపీతో సెల్ఫీలు తీసుకుని ఆనందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ తదితరులు ఉన్నారు.

# సెంటర్ లైటింగ్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మే 12 ప్రభాతవార్త:



మండల కేంద్రం దమ్మపేటలో జరుగుతున్న సెంటర్ లైటింగ్ పనులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పరిశీలించారు. సోమవారం దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటించారు. ఈ నేపథ్యంలో దమ్మపేట శివారు నుండి నెమలిపేట వరకూ జరుగుతున్న సెంటర్ లైటింగ్ పనులను జారె పరిశీలించి గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని, ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ల దేవేందర్‌కు నివాళి

దమ్మపేట రూరల్, మే 12 ప్రభాతవార్త :

దమ్మపేట కాంగ్రెస్ నాయకులు తాళ్ల శంకర్ కుమారుడు తాళ్ల దేవేందర్ ద్విచక్ర వాహనంపై ప్రమాదానికి గురై ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దేవేందర్ మృతదేహానికి యాదవ్ మహాసభ రాష్ట్ర మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం దమ్మపేట మృతుని నివాసానికి చేరుకొని దేవేందర్ మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబోయిన గోవిందరావు యాదవ్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోడి లింగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మన్సూర్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి,యూత్ జిల్లా అధ్యక్షులు జాడ మల్లేష్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు కర్రీ వెంకటేశ్వర్రావు యాదవ్, బేతుపల్లి గ్రామ అధ్యక్షుడు తోట నాగరాజు ,కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రాజేశ్వరరావు, దమ్మపేట మండల అధ్యక్షుడు జోనుబోయిన శ్రీనివాసరావు ,జిల్లా నాయకులు గుర్రం మల్లయ్య, వెంకటేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.






# నాగుపల్లిలో వైభవంగా శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణం

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

దమ్మపేట, మే 12 ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో వేంచేసిఉన్న శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఈ నేపథ్యంలో ఆలయంలో ఉదయం నుండి ఆరాధన, భాలభోగ నివేదన, కంకణ ధారణ కార్యక్రమాలు జరిపారు. అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, చూడముచ్చటగా నిర్వహించారు. భక్తులు స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు పోశారు. అనంతరం పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి కల్యాణం తిలకించి, ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకొని తీర్ధ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం నాగుపల్లి గ్రామంలో స్వామి వారిని గ్రామోత్సవం ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాలను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యంగా నాగుపల్లి గ్రామ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల మధ్య, చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణం తిలకించారు.



# వేసవి శిబిరంలో కాగితపు కళపై శిక్షణ

అశ్వారావుపేట రూరల్, మే 12 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్ఎం పి హరిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణాశిబిరంలో సోమవారం ఓరిగామి, కాగితపు కళపై శిక్షణను అందించారు. విద్యార్థులు రంగు కాగితాలతో వివిధ ఆకారాలు, వాల్ హ్యాంగింగ్స్, జంతువుల ఆకారాలు, కెమేరా వంటివి తయారు చేసి ప్రదర్శించారు. న్యూస్ పేపర్లతో టోపీలు తయారు చేశారు. కాగితపు కళ విభిన్నమైనదని విద్యార్థులలో క్రియేటివిటీ, ఆలోచనాశక్తి పెరుగుతుందని నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండలరావు, పిఇటి రాజు, ఉపాధ్యాయులు హరిబాబు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరు దశాబ్దాలుగా సేవలందించిన ఆర్.ఎం.పి డాక్టర్ కేశవపట్నం నరసింహా రావు మృతి

- నివాళులర్పించిన కడవెండి వేణుగోపాల్, డాక్టర్ అన్నం శ్రీనివాసరావు
- సంతాపాన్ని వ్యక్తం చేసిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, గ్రామస్తులు
- నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు
- పర్యావరణహితంగా దహన సంస్కారాలు

కామేపల్లి, మే 12 ప్రభాతవార్త:



ఆరు దశాబ్దాలుగా సేవలందించిన ఆర్.ఎం.పి మృతి చెందిన సంఘటన కామేప ల్లి మండలం పాత లింగాల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు ప్రముఖ సా మాజికవేత్త కడవెండి వేణుగోపాల్, కడ వెండి శ్రీనివాస్, గ్రామస్తుల కథనం మేర కు ఇలా ఉన్నాయి. గ్రామీణ వైద్యుడు డాక్టర్ కేశవపట్నం నరసింహారావు (82) మృతి చెందారు. వారి నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి వారి కుమారులు కేశవపట్నం శ్రీనివాస్, కేశవపట్నం రమేష్, కుటుంబ స భ్యులు దానం చేశారు. ఆరు దశాబ్దాలు గా మండల పరిధిలోని పాత లింగాల, పిం జరమడుగు, గోవింద్రాల, నెమలిపురి, కొ త్తలింగాల తదితర గ్రామాల నుంచి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించేవారు. సై కిల్ పై వెళ్లి వైద్యం చేసేవారు. నరసింహా రావు అందరితో కలిసి మెలిసి ఉండేవా రు. వయో




భారంతో పాటు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన నరసింహా రావు అంతిమ యాత్రలో పాతలింగాల గ్రామవాసులు, పెద్దలు, సమీప గ్రామాల ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చ ర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రె డ్డి, మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, పుల్లారెడ్డి, లక్ష్మికాంత రెడ్డి, పల్లెర్ల వెంకటేశ్వర్లు, సీతయ్య, ప్రకాశం, నాగ ర మేష్, డాక్టర్ అన్నం సేవా ఫౌండేషన్ అ న్నం శ్రీనివాసరావు, ప్రముఖ సామాజికవే త్త డాక్టర్ కడవెండి వేణుగోపాల్, కడవెండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నర సింహారావు మృతి పట్ల తీవ్ర సంతాపా న్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూ తిని వ్యక్తం చేశారు. నరసింహారావు మృతి తీరని



లోటు అని వారి సేవలు మరువలే నివని అన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. డాక్టర్ నరసింహారావు నేత్రాలను ఖమ్మం నేత్ర నిధికి కుటుంబ సభ్యులు దానం చేశారు. దీంతో ఖమ్మం నేత్రనిధి వారు ప్రత్యేక కృ తజ్ఞతలు తెలియజేశారు. నేత్రదానం శ్రేష్ట దానం అన్నారు. కాగా ఖమ్మం టేకులపల్లి లో ఉన్న వేంకటేశ్వర గోశాలలో ఆవు పేడతో తయారుచేసిన కట్టెలతో దహన సం స్కారం నిర్వహించారు. పర్యావరణ హితం కార్యక్రమంలో భాగంగా ఆ పద్ధతిలో దహన సంస్కారాలు నిర్వహించడం జరిగింది.



## చిన్నారులను ఆశీర్వదించిన దయానంద్



తల్లాడ, మే 12, ప్రభాతవార్త

మండలంలోని గొల్లగూడెం, కేశవాపురం గ్రామాల్లో చిన్నారులను జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆశీర్వదించారు. గొల్లగూడెంలో గొల్లమందల రిషితను, కేశవాపురంలో ఇశ్రాయేలు కుటుంబ సభ్యుల ఓణీల వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దుంటేటి వీరారెడ్డి, రాయల రాము, గుర్రం శ్రీను, తూము వెంకటనారాయణ, కొమ్మినేని వెంకటేశ్వర్లు, వారాల అజయ్ పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ట్రాన్‌కో ఎస్ఈ




తల్లాడ, మే 12, ప్రభాతవార్త

వేసవిలో లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ట్రాన్‌కో ఎస్ఈ ఇ. శ్రీనివాసాచారి ప్రారంభించారు. నారాయణపురంలో పొలాల వద్ద వేసవితో పాటు లో ఓల్టేజ్ సమస్య ఉండటంతో నూతన ట్రాన్స్‌ఫారంను అమర్చడం జరిగిందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈ రాములు, ఎంఆర్‌టి డిఇ బద్రు పవర్, ఎడిఇ నెల్లూరి సతీష్, తల్లాడ ట్రాన్స్‌కో ఏఈ రాయల ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## భావన చిత్రపటానికి నివాళులు



తల్లాడ, మే 12, ప్రభాతవార్త

రెండ రోజుల క్రితం కుర్నవల్లికి చెందిన అయిలూరి భావన ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ భావన చిత్రపటానికి నివాళులర్పించారు. కుర్నవల్లికి చెందిన భావన హైద్రాబాద్‌లో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతూ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. సోమవారం దయానంద్ భావన ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## హరిజన లేబర్ సొసైటీ అధ్యక్షులుగా కనకం ఉపేందర్

కారేపల్లి మే 12 ప్రభాతవార్త :



సింగరేణి మండలం చింతలపాడులో హరిజన కాంట్రాక్ట్ లేబర్ సహకార సంఘం ఎన్నికలను సోమవారం సహకారశాఖ అధికారులు నిర్వహించారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొందరు హరిజన కాంట్రాక్ట్ లేబర్ సహకారం సంఘం ఏర్పాడి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆ సంఘానికి సంబంధించి జిల్లా సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ షేక్ మోలానా సోమవారం ఎన్నికలను నిర్వహించారు. సంఘంలో 5గురు పాలకవర్గానికి సంబంధించి చేతులు ఎత్తు పద్దతి ద్వారా ఎన్నికలను నిర్వహించారు. కనకం ఉపేందర్, కంపాటి లక్ష్మయ్య, దూడ గణేష్, మెంతిని సంధ్యా, దూడ కుమారి లను సంఘం మహాజనసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అనంతరం ఐదగురి నుండి అధ్యక్షులు కనకం ఉపేందర్, ఉపాధ్యక్షులుగా కాంపాటి లక్ష్మయ్య, కార్యదర్శిగా దూడ గణేశ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సహకార శాఖ అధికారులు చిలక రవి, పంచాయతీ కార్యదర్శి యలమద్ది మహేష్. సొసైటీ అధికారులు దొడ్డ ముత్తయ్య, దమ్మాలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పచ్చిరొట్ట ఎరువుల వాడకంపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

- భూసారం పెంపదలపై అవగాహన
- రైతులంతా హాజరుకండి
- కామేపల్లి ఏవో బి.తారా దేవి

కామేపల్లి, మే 12 ప్రభాతవార్త:



కామేపల్లి రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫ రెన్స్ ను మంగళవారం ఉదయం 10 గంటల కు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి భూక్యా తారా దేవి సోమవారం తెలిపారు. పచ్చి రొట్ట ఎరువుల వాడకం వలన భూసారం పెం పుదల, పచ్చిరొట్ట పంటలు, వి త్తనాలు, చీని బత్తాయి తోటల లో యాజమాన్యం పద్ధతులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ ఫా ర్మ్ యాజమాన్యం తదితర అం శాల పై రైతులకు శాస్త్రవేత్తలు పలు సలహాలు, సూచనలు చేస్తారని తెలిపారు. మండల పరిధిలోని రైతులు కాన్ఫరెన్స్ కు హాజరుకావాలని, ఈ సదవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ సందేహాలను కూడా నివృత్తి చేసుకోవచ్చునని ఏవో తారా దేవి ఈసందర్భంగా తెలిపారు.

## రాష్ట్రంలో 27 శాతం అడవులు...

**- అడవులు లేక తగ్గిన వర్షాలు...**

**- కష్టకాలంలో రైతులు...**

**- అటవీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవంలో ఎంపీ రఘురాం రెడ్డి**

సత్తుపల్లి మే 12 ప్రభాతవార్త :





రాష్ట్రంలో అడవుల శాతం నానాటికి తగ్గిపోతున్నా అని నేడు రాష్ట్రంలో 27 అడవులు ఉన్నాయని త రిగిపోతున్న అడవులు స్థాని మొక్కలు నాటి అడవులు పెంచాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి సూచించారు. సత్తుపల్లి పట్టణంలోని ఏం సూర్ రోడ్ లో నీలాద్రి పార్కులో రోడ్డు 75 లక్షల రూపాయల విలువైన పనులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద ఆధ్వర్యంలో ఎంపీ ఆర్ రఘురాం రెడ్డి హాజరై సోమవారం ప్రారంభించారు. అనంతరం అర్బన్ పార్కులో అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో సత్తుపల్లి ఎఫ్ డి ఓ వి మంజుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ కాలాలు మారాయి జూన్లో రావలసిన వర్షాలు ముందే వస్తున్నాయని దీనివల్ల రైతులకు సకాలంలో వర్షాలు లేక కష్ట కాలం వచ్చిందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. గతంలో అడవులు సమృద్ధిగా ఉండటం మూలంగా వర్షాలు కూడా సకాలంలో వస్తే రైతులు అనుకున్న సమయానికి వ్యవసాయ పనులు ప్రారంభించే వారని నేడు అడవులు లేకపోవడం వల్ల సకాలంలో వర్షాలు రాక రైతులకు కష్టకాలం వచ్చిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అడవులు శాతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాద్రి కొత్తగూడెంలో 50 శాతం ఉండగా ఖమ్మం జిల్లాలో కేవలం 15 శాతం మాత్రమే అడవులు ఉన్నాయని రాష్ట్రవ్యాప్తంగా కేవలం 27 శాతం మాత్రమే అడవులు ఉన్నాయని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అటవీ శాఖ అధికారులు వివిఎస్ సభ్యులు సంయుక్తంగా త రిగిపోతున్నా అడవులు స్థానే సమృద్ధిగా అడవులు పెంచాలని ఆయన కోరారు. పులిగుండాల ప్రాంతంలో 14 వేల హెక్టార్లు కనిగిరి గుట్టలో 14 వేల హెక్టార్లు అడవులు ఉన్నప్పటికీ టూరిజం పార్కు లాగా ఉపయోగపడే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని ఎంపీ సూచించారు. మహారాష్ట్రలోని తవేశ్వరం ప్రాంతంలో అటవీ ప్రాంతం అతి తక్కువ ఉన్నప్పటికీ అక్కడ అన్ని రకాల జంతువులు నివసిస్తున్నాయని ఆ ప్రదేశాన్ని టూరిజం ప్రదేశంగా చేయటంతో చూడటానికి చాలామంది వెళుతున్నారని మన దగ్గర వేలాది ఎకరాలు పైన తెలిపిన కనిగిరి, పులిగుండాల, ఉన్న అలా చేయలేకపోయామని ఈ ప్రదేశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి టూరిజం ప్రదేశాలుగా చేయటానికి నా వంతు కృషి చేస్తానని ఎంపీ రఘురాంరెడ్డి అన్నారు. గిరిజన బిడ్డలకు ఉపాధి కల్పించేందుకు సులభమైన ఎక్కువ ఖర్చు లేకుండా అడవిలో దొరికే వస్తువులతో తక్కువ ఖరీదు యంత్రాలతో తయారు చేసే పరికరాలను అటవీ శాఖ వారు అందించటం ఆనందించవలసిన విషయం అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అన్నారు. గుజరాత్ ఒరిస్సా మహారాష్ట్రకు చెందిన ఎన్జీవో వివిఎస్ సభ్యుల కోసం తీసుకొచ్చిన తక్కువ విలువైన ప్లేట్లు ఒత్తులు యంత్రాలు డ్వాక్రా గ్రూపులకు మహిళలకు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో కనిగిరి గుట్టలో ఎకో టూరిజం చేయాలని అదే విధంగా నీలాద్రి టెంపుల్ దగ్గర కూడా సింగరేణి సంస్థ ముందుకు వస్తే అక్కడ కూడా టూరిజం స్థలంగా తయారు చేసుకోవచ్చని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సింగరేణి వారిని కోరారు. వన సంరక్షణ సమితి సభ్యుల అభివృద్ధికి ఎన్జీవోస్ నుండి అతి తక్కువ రేట్లతో యంత్రాలను తీసుకురావడం జరిగిందని సీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భద్రాద్రి సర్కిల్ డి బీమా నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అటవీ అభివృద్ధి అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జేవిఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాద్ ఎంఈ నరసింహారావు తాసిల్దార్ శివకృష్ణ ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు ఎస్సై కవిత తల్లాడ రేంజర్ ఉమా ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాది చెన్నారావు పార్టీ ప్రముఖులు పింగళి శామ్యూల్ ఎండి కమల్ పాషా ఇమ్మినేని ప్రసాదు తోట సుజలా రాణి మందపాటి పద్మావతి జ్యోతి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ అటవీ శాఖ సిబ్బంది తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.




## ఎంపీ కేశినేని శివనాద్‌కు ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు

కల్లూరు, మే 12, ప్రభాతవార్త:



హైదరాబాద్ నుండి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గానికి ప్రభుత్వ అధికార సమావేశానికి వెళ్తున్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కు ఎన్ ఎస్ వి క్రాస్ రోడ్ వద్ద కల్లూరు మండల టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను జిల్లా టిడిపి నాయకులు కాకర్ల రంగారావు, జాస్తి శ్రీనివాసరావు ఎంపీ నానికి పరిచయం చేశారు. అనంతరం ఎంపీ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందు ముందు జరగబోయే స్థానిక ఎన్నికల్లో టిడిపి పార్టీ కూడా బరిలో ఉండవచ్చని తెలియజేశారు. కావున టిడిపి శ్రేణులు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని అన్నారు. అనంతరం మొదటిసారి ఎన్టీఆర్ జిల్లాకు వస్తున్న ఎంపీ కేశినేని నానికి స్వాగతం పలకడానికి తిరువూరు పార్టీ కార్యకర్తలు కల్లూరు ఎన్ ఎస్ పి క్రాస్ రోడ్డు వద్దకు వచ్చి భారీ ర్యాలీతో తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోట్రు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జినుగు విజయదాసు, ఉపాధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు కట్టా గోపాలరావు, టౌన్ ఉపాధ్యక్షులు మీసాల కృష్ణ, మండల బీసీ ప్రెసిడెంట్ గోసు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగకు కామరాతిదేవి సమేత బీరప్ప స్వామి కళ్యాణం

**- తెలంగాణ ఏపీ నుంచి భారీగా తరలి వచ్చిన కురుమ కులస్తులు**

**- ప్రతి ఇంట పండుగ వాతావరణం విందు భోజనాలు**

**- జనసంద్రంగా మారిన దామరచర్ల గ్రామం**

చంద్రుగొండ ప్రభాతవార్త :





కురుమ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ కామరాతి దేవి సమేత బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో కొలువై ఉన్న బీరప్ప స్వామి ఆలయంలో మూడు రోజులు పాటు జాతర, అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శనివారం ఆలయంలో మైలపట్నం (ఆలయ శుద్ధి) కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం గ్రామంలో తిరిగి బియ్యం కొలపట్టడం, కార్యక్రమాన్ని కురుమ సంఘం పెద్దలు నిర్వహించారు. సోమవారం స్వామి అమ్మవార్లకి ప్రత్యేక పూజలు అనంతరం, గ్రామస్తుల సమక్షంలో స్వామి అమ్మవార్ల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, కరీంనగర్, రామగుండం, తో పాటు ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, జిల్లాల నుంచి కురుమ కులస్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. కళ్యాణాన్ని పునస్కరించుకొని గ్రామంలో పండుగ వాతావరణం కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప కామరాతిదేవి స్వామి అమ్మవారి వారి కళ్యాణం గ్రామంలో 20 సంవత్సరాల క్రితం నిర్వహించారు. అనంతరం గ్రామంలో దేవాలయం లేకపోవడంతో పాటు, గ్రామంలో ఉన్న పరిస్థితులు అనుకూలించకపోవడంతో కళ్యాణం నిర్వహించలేదు. ఇటీవల కురుమ కులస్తులందరూ కలిసి చందాలు వేసుకొని గ్రామంలో దేవాలయాన్ని నిర్మించుకున్నారు. ఈ శుభ సందర్భాన స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. దీంతో గ్రామంలో ప్రతి ఇంట పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి ఇంట్లో విందు భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో బంధుమిత్రులు, స్నేహితులు, భారీగా కదిలి రావడంతో దామరచర్ల గ్రామం జనసంద్రంగా మారి పండుగ వాతావరణం నెలకొంది. బీరప్ప కళ్యాణాన్ని పునస్కరించుకొని బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి, బిజెపి, చెందిన నాయకులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సంగొండి రాఘవులు, సభ్యులు సానిక మల్లేష్, సానిక నాగరాజు, కంచు శ్రీను, గౌర శ్రీను, జోగు వీరయ్య అచ్చెన పండు, బీరకాయల వెంకటేశ్వర్లు, బీరకాయల నరసింహారావు, వెలగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి బిసి , ఓ.బిసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం..

సత్తుపల్లి మే 12 ప్రభాతవార్త :

సత్తుపల్లి పట్టణంలో సింగరేణి బిసి మరియు ఓ.బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీలో సింగరేణి బీసీ, ఓ బిసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీసీ, ఓబీసీ అసోసియేషన్ నాయకులు ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, నరేందర్, శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రెసిడెంట్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణిలో బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమం మరియు ఉద్యోగులకు రావలసిన ప్రమోషన్ పాలసీలు, రోల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి వివరించారు. సింగరేణిలో బీసీ , ఓ బీసీ చీఫ్ లైసెన్ ఆఫీసర్, సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో లైసెన్ ఆఫీసర్లను నియమించారు అని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలో అధికారికంగా అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో మహాత్మ జ్యోతి రావు పూలే జన్మదిన వేడుకలు నిర్వహించుటకు సహకరించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో సింగరేణిలో బీసీ, ఓబీసీ అసోసియేషన్ బలోపేతానికి ఉద్యోగులందరూ ఐకమత్యంతో ఉండి కృషి చేయాలని కోరారు. సింగరేణిలో బీసీ, ఓ బీసీ ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి బీసీ, ఓ బీసీ అసోసియేషన్ ఎల్లప్పుడు ఉద్యోగుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. అనంతరం సత్తుపల్లి బీసీ, ఓబిసి ఉద్యోగులు ప్రెసిడెంట్ నాగేశ్వరరావును ఘనంగా పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి, సత్తుపల్లి డిస్పెన్సరీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఆర్.పి.వి ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ

**నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:**



భారతదేశ రక్షణ కోసం అసువులు బాసిన అమర వీర జవానులకు నివాళులు అర్పిస్తూ సోమవారం రాత్రి బోదులబండ గ్రామం నందు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో ముస్లిమ్ సోదరులు క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అమర్ రహే అమర్ రహే వీర్ జవాన్ అమర్ రహే, భారతమాతకు జై, జై భారత్ అంటూ వారు నినాదాలతో గ్రామ పురవీధులలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సయ్యద్ సాదిక్ అలి మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన మురళీ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ ల త్యాగం ముస్లిం మైనార్టీ, గిరిజన సమాజానికి చిరస్మరణీయంగా నిలుస్తుందన్నారు. ఎస్ ఐ. ఇంతియాజ్, గిరిజన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల ఆయన తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి.వి పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షులు షేక్ సుభాని, డాక్టర్ అహ్మద్, గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ ఖాజా, కార్యదర్శి అబ్దుల్ రహీమ్, ఉపాధ్యక్షులు షేక్ బోదుల్ సాహెబ్, సహాయ కార్యదర్శి షేక్ జాకీర్, మస్జిద్ సదర్ , గౌరవ సలహాదారులు షేక్ యాకుబ్ మియా, సభ్యులు తాజుద్దీన్, హామిద్, జమీర్, సుభాని, షేక్ ఉస్మాన్, మల్సూర్, స్నోధుమియా, జానీ పాషా, ఖాజా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడాలి..

**- బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**

**కూసుమంచి, మే 12 ప్రభాతవార్త :**



కూసుమంచి మండల కేంద్రం లోని అత్యంత విలువైన ప్రభుత్వ భూములు కబ్జా కు గురికావడం ఆందోళనకరమని బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుగుతున్న అక్రమ కట్టడాలు చూస్తుంటే ప్రభుత్వ పాలన ఎంత సమర్థవంతంగా పనిచేస్తుంది తెలుస్తుందని దుయ్యబట్టారు. స్వయానా రెవెన్యూ శాఖ మంత్రి నియోజకవర్గంలో నిబంధనల ఉల్లంఘన జరుగుతుంటే అధికారులు మౌనం పాటించటం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. సూర్యాపేట పాత రహదారిపై నిత్యం అధికారులు, మంత్రులు, అటు నుండి ప్రయాణిస్తున్నప్పటికి రెవిన్యూ అధికారులకు అక్రమ కట్టడాలు కనపడక పోవటం విచిత్రకరంగా ఉందన్నారు. మండల కేంద్రము పరిధిలోని శెనగకుంట చెరువు పరిధిలో సర్వే నంబర్ 201లో నిబంధనలకు పాతరేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. వివిధ పనుల నిమిత్తం అధికారుల వద్దకు సామాన్య ప్రజలు వెళితే వంద ప్రశ్నలతో రకరకాలుగా కొర్రీలు పెడుతూ పని చేయని అధికారులు, అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ భూముల వ్యవహారంలో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోకుండా ఉండటం ప్రభుత్వం భూములను ఎలా సంరక్షిస్తుంది అనే విషయం స్పష్టం అవుతోంది. ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించి శెనగకుంట చెరువును పూర్తి స్థాయిలో సర్వే చేసి, హద్దులు గుర్తించి, కబ్జాల నుండి కాపాడాలని కోరారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:**



ఈ నెల 20వ తేదీన జరుగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు బిల్డింగ్ నిర్మాణరంగ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నేలకొండపల్లి నందు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ నిర్మాణరంగం సంఘం జిల్లా కార్యదర్శి దోనోజు లక్ష్మయ్యచారి, జిల్లా నాయకులు మేడికొండ నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల నాయకులు ప్రసాదు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుంచి టిడిపిని బలోపేతం చేయాలి

**-టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు పిలుపు**

**నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:**



గ్రామ స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని టిడిపి రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు పిలుపు నిచ్చారు. సోమవారం రాయగూడెం, బోదులబండ, గువ్వలగూడెం, సుర్దేపల్లి గ్రామాలలో టిడిపి రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకుల బృందం పర్యటించి ఆయా గ్రామాలలో గ్రామ టిడిపి నూతన కమిటీలను ఎన్నిక చేసారు. రాయగూడెం టిడిపి గ్రామశాఖ అధ్యక్షుడుగా తీగ వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా సంబారి తిరుపతిరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా తీగ రాములు, గ్రామ కార్యదర్శులుగా మాతంగి ప్రసాదు, వై.విజయ్, కార్యదర్శిగా జిడుగు శ్రీను, తీగ లింగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అలాగే, బోదులబండ టిడిపి గ్రామశాఖ అధ్యక్షుడుగా గుండు వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా చందా వెంకటరత్నం, ఉపాధ్యక్షుడుగా బెల్లంకొండ ఉపేందరరావు, కోశాధికారిగా ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కట్టెకోల సైదులు, మహిళా నాయకురాలుగా పుల్లమ్మతో పాటు మరొక 30మంది సభ్యులతో కమిటిని ఎన్నుకున్నారు. అంతేకాక, గువ్వలగూడెం గ్రామటిడిపిశాఖ అధ్యక్షుడుగా కోలేటి మస్తాన్‌రావు, కార్యదర్శిగా సాధం సీతయ్య, ఉపాధ్యక్షుడుగా మాతంగి రమేష్, కార్యనిర్వాహణ అధ్యక్షుడుగా ఉన్నం రామనాథంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే, సుర్దేపల్లి గ్రామ టిడిపి కమిటి అధ్యక్షుడుగా బుర్ర అశోక్, కార్యదర్శిగా బచ్చలకూర అప్పారావు, కార్యదర్శిగా పాల్వాయి వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శులుగా కాకర్ల కోటేశ్వరరావు, జానయ్య, కోశాధికారిగా గడుపూడి రంగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిడిపి ఉపాధ్యక్షుడు గుండు శ్రీనివాసరావు, కార్యదర్శి వీసం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేత

**-మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం**

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల వెల్లడి**

**నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:**



ఇటీవల నేలకొండపల్లి మండలంలో పలు కారణాలతో మృతి చెందిన వారి మృతిని పురస్కరించుకుని మృతుల కుటుంబాలకు రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయంను ప్రకటించారు. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల బృందం నేలకొండపల్లి, చెరువుమాధారం, నాచేపల్లి, కొత్తకొత్తూరు, బోదులబండ, రామచంద్రాపురం, కొరట్లగూడెం, కోనాయిగూడెం, ఆచార్లగూడెం గ్రామాలలో పర్యటించి దాదాపు 15 కుటుంబాలకు రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయంను అందచేసారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, బచ్చలకూరి నాగరాజు, జంగం లక్ష్మీనారాయణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కుక్కల హనుమంతరావు, వేగినాటి లక్ష్మీనరసయ్య, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:**



వైశాఖ బుద్ధ పూర్ణిమ 2569వ బుద్ధుడి జయంతి మహోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, బుద్ధుడి జయంతి ఉత్సవాల కమిటి సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో బుద్ధుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నుంచి బౌద్ధస్థూపం వరకు వారు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బౌద్ధస్థూపం వద్ద బుద్ధవనం, పంచశీల చదివి బుద్ధుడి జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. బుద్ధ జయంతిని పురస్కరించుకుని ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తలు బైరె నరేష్, రెంజర్ల రాజేష్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడి బోధనలు సమాజాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. బుద్ధుడి బోధనలను ఆచరణలో పెట్టాలని వారు చెప్పారు. వచ్చే బుద్ధ జయంతి నాటికల్లా బౌద్ధస్థూపం వద్ద అభివృద్ధి పనులను ప్రభుత్వం వేగవంతంగా చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ జయంతి ఉత్సవాలలో దాదాపు 600మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బియస్‌ఐ అధ్యక్షుడు పెద్దపాక వెంకట్, గౌరవ అతిధులు జి.రాజేశ్వరరావు, పగిడికత్తుల ఈదయ్య, బసవయ్య, పత్తిపాటి వెంకటేశ్వర్లు, మీసాల రాంచందర్, పివి సిద్దార్థ, పొదకంటి రాంబాబు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సంక్షేమమే లక్ష్యం

**-సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం**

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-సుమారు రూ.676 కోట్లతో వేగంగా జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు**

**-మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి**

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:

మున్నేరు నది పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం ఉదయం మంత్రి, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా మున్నేరు నదీ పరివాహకంలోని వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, దీనిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంకల్పించిందని అన్నారు. పేదలు, సామాన్య ప్రజలు మున్నేరు నదికి ఇరువైపులా



జీవిస్తున్నారని, వరదల కారణంగా వారి కష్టం వృధా అవుతుందని, గత ప్రభుత్వ పెద్దలు కేవలం జీఓ జారీ చేసి చేతులు దులుపుకుంటే, ప్రజా ప్రభుత్వం సీఎం ఆదేశాల ప్రకారం స్థానికంగా వచ్చే వరదను కూడా అంచనా వేస్తూ నదికి ఇరువైపులా 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఉన్న చిన్న, చిన్న అడ్డంకులను కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం



పగలు, రాత్రి కష్టపడి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మున్నేరు నదీ పరివాహక కుటుంబాలకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలుగవద్దని ప్రభుత్వ ఉద్దేశమని, శాశ్వత పరిష్కారం కోసం సుమారు 676 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. 4155 మీటర్ల ఎర్త్ వర్క్, 3495 మీటర్ల సిమెంట్ కాంక్రీట్ పనులు ఇప్పటివరకు పూర్తయ్యాయన్నారు. మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారిని ఇబ్బంది పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని, నిర్వాసితులైన నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది, నష్టం రాకుండా రివర్ ఫ్రంట్ లోనే పోలేపల్లి వద్ద అద్భుతమైన కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. రిటైనింగ్ వాల్ కు బయటి వైపు ఇరువైపులా డ్రైయిన్, బీటీ రోడ్డు ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు.అనంతరం మంత్రి జలగం నగర్, నాయుడుపేట వద్ద తీగలవంతెన పనుల పురోగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎంపి రఘురామ్‌రెడ్డి

**-రూ.2.40కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**

**-ఆదివాసీ జనంతో మమేకమై సాగిన ఎంపి పర్యటన**

**-గ్రామీణ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**

అశ్వారావుపేట అర్బన్/రూరల్, మే 12 ప్రభాతవార్త:



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి సోమవారం అశ్వారావుపేటమండలంలో పర్యటించి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి రూ.2.40కోట్లతో నిర్మించిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగాఅశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఏఎస్ఆర్‌నగర్, పేరాయిగూడెం, ఫైర్‌కాలనీలలో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం కావడిగుండ పంచాయతీ ఎమ్మెల్యే జారె దత్తత గ్రామమైన చెన్నాపురంలో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ఈ నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి సంక్షేమ అభివృద్ధికార్యక్రమాలు అందించటం జరుగుతుందని దానికి అనుగుణంగా నేడు రూ.2.40 కోట్లఅభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ గిరిజనప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామనిఅందులో భాగంగానే మారుమూల గిరిజన గ్రామమైన చెన్నాపురాన్ని దత్తత తీసుకుని అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అందించే సంక్షేమ పథకాలను చక్కగా సద్వినియోగం చేసుకునిఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రాజీవ్ యువవికాస్ పథకం ద్వారా అతికొద్ది రోజుల్లోనే నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇందిర మహిళాశక్తి కార్యక్రమం ద్వారా మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్ఓఎఫ్ఆర్‌పట్టాలు పొంది పోడు సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి త్వరలోనే ఇందిర సౌరగిరి వికాస్ పథకం ద్వారా 100శాతం సబ్సిడీతో సోలార్ పంప్ సెట్లుబోర్లు, మోటర్లు అందిస్తామని, పామాయిల్ పంట సాగు చేసేలా ప్రోత్సహించిరాయితీల



ద్వారా ఎరువులు, బిందు సేద్యం పరికరాలు అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందించటం కొరకు ప్రభుత్వచిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారుమత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వారి వారి కుటుంబాలనుసంరక్షించుకోవాలన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికి లబిచేకూరేలా ప్రభుత్వ పథకాలు అందిస్తుందన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గకేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో నేషనల్ నర్సింగ్ డే సందర్భంగా మహిళాఉద్యోగినులను ఘనంగా సన్మానించారు. పర్యటనలో భాగంగా గిరిజనుల ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ అమ్మవారిని దర్శించి రాష్ట్ర ప్రజల పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్, కృష్ణప్రసాద్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కేసులోని నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైం, మే 12 – ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రావర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న



సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని ఇన్స్పెక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

